సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

మంగళవారం
2-1-2018



శుభాకాంక్షల వెల్లువ

7లో ▶

కలెక్టర్ బాబూరావు నాయుడును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న ఎస్పీ



కుటుంబీకుల రోదన

సంబరాల వేళ..
మృత్యుహేల



గిరి(ఫైల్)



లక్ష్మినరసింహ(ఫైల్)



కార్తీక్(భార్గవ్)(ఫైల్)



భాస్కర్(ఫైల్)

ఆదివారం అర్ధరాత్రి. ఆనందోత్సాహాలతో అందరూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నారు. యువకులు నూతనోత్సాహంతో పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ సంతోషంగా కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అంతే ఆ 'తీపి' జ్ఞాపకాలు కొద్ది క్షణాల్లోనే చెరిగిపోయాయి. వాయు వేగంతో దూసుకొచ్చిన వాహనం ఒకేసారి ఐదుగురి ప్రాణాలను బలిగొంది. గ్రామంలో విషాదం అలుముకుంది.

- 3లో ▶



విలపిస్తున్న మృతుల కుటుంబసభ్యులు



వీరపునాయునిపల్లెలో పసల్‌బీమా పరిహారం అందలేదని ఆందోళన చేస్తున్న రైతులు(ఫైల్)

జిల్లాకు మంజూరైన పరిహారం కేవలం రూ.170 కోట్లే!

- ప్రీమియం చెల్లించినా రైతుల ఖాతాల్లో జమకాని సొమ్ము
- జిల్లాలో మెజార్టీ రైతులకు బీమా కల్పించలేని ప్రభుత్వాలు
- జన్మభూమిలో అధికారులను నిలదీస్తామంటున్న రైతులు

పస లేని బీమా!

- కాశినాయన మండలంలో 2016 నవంబర్‌లో 1,200 హెక్టార్లలో వివిధ పంటలకు రైతులు పసల్‌బీమా చేశారు. అందులో 400 హెక్టార్లకు పైగా శనగ పంట ఉంది. ఎకరాకు రూ.300లు ప్రీమియం చెల్లించారు. ప్రస్తుతం బీమా పరిహారం రూ.100 మాత్రమే రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇదేమీ అన్యాయమని వారంతా వాపోతున్నారు.
- అలాగే పెద్దముడియం మండలంలో 1,185 మందికి, వీరపునాయునిపల్లె మండలంలో 401 మందికి, వేంపల్లె మండలంలో 155 మందికి, పెండ్లిమర్రి మండలంలో 45 మందికి, తొండూరు మండలంలో 35 మందికి, మిగతా మండలాల్లో పదుల సంఖ్యలో బీమా పరిహారం పడని రైతులున్నారు.
- బీమా అధికారులు, ప్రభుత్వం చేసిన తప్పిదం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ప్రీమియం కట్టించుకున్నారు.. తీరా పంట దెబ్బతిన్నా కూడా పరిహారం ఇవ్వకుండా మోసం చేశారని మండి పడుతున్నారు.

కడప అగ్రికల్చర్/కాశినాయన:

జిల్లాలో ప్రధాని ఫసల్ బీమా యోజన రైతులకు ఉపయోగపడే సూచనలు లేవు. గతేడాది రబీ సీజన్‌లో తొమ్మిది రకాల పంటలకు బీమా పథకం వర్తింపజేశారు. ఈ పథకంలో

- మిగతా 2లో ▶

- 10లో

ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వరా?

డీఎడ్ పరీక్షల్లో
మాస్‌కాపీయింగ్

పట్టించుకోని అధికారులు



స్లిప్పులను చూసి రాస్తున్న దృశ్యం

రాయచోటి రూరల్ : రాయచోటిలోని పలు పరీక్షా కేంద్రాల్లో డిసెంబర్ 27 నుంచి జరుగుతున్న డీఎడ్ సెకండియర్ పరీక్షల్లో ముమ్మరంగా మాస్ కాపీయింగ్ జరుగుతోంది. రాయచోటి పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు డీఎడ్ కళాశాలలు మొత్తం 6

- మిగతా 2లో ▶

జన్మభూమి గ్రామసభకు జన సమీకరణ తలనొప్పి

- ✔ ప్రభుత్వ ఒత్తిళ్లతో అధికారుల పరుగులు
- ✔ సీఎం సభ నేపథ్యంలో పలు శాఖల ద్వారా యత్నాలు
- ✔ సభ పేరుతో జనాన్ని చూపించే యత్నం
- ✔ లోకల్ కాకుండా, బయటి నుంచి తీసుకొస్తున్న వైనం
- ✔ ఎంతసేపూ ప్రచార ఆర్భాటం కోసమే ఆరాటం

నీళ్ల డ్రామా.. జనం సిద్ధమా!

సాక్షి, కడప : టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూడా ఏదో ఒక రకంగా ప్రచార ఆర్భాటంతోనే ముందుకు సాగుతోంది. ఇచ్చిన హామీలు

- మిగతా 10లో ▶



బద్వేలు:

రాష్ట్రంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన జిల్లాకు మరో ప్రత్యేకత దక్కింది. కేంద్రప్రభుత్వం చేపట్టనున్న న్యూ ఇండియా పథకానికి తెలుగు రాష్ట్రాల నుంచి ఐదు జిల్లాలు ఎంపిక కాగా ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు జిల్లాలు ఉన్నాయి. వీటిలో కడపకు స్థానం దక్కింది. 2022 నాటికి సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే పథకం లక్ష్యం.

దేశవ్యాప్తంగా వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అలా ఎంపిక చేసిన 115 జిల్లాల్లో కడపను కూడా చేర్చింది. విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు కూడా ఇందులో ఉన్నాయి. జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల విషయమై బ్లూప్రింట్ తయారు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో పని చేసే కార్యదర్శులను జిల్లా ఇన్‌చార్జి అధికారులుగా నియమించింది. ఇందు కోసం నీతి ఆయోగ్‌లో ఉన్న తాధికారులను నియమించారు. ఇప్పటికే వారి ఆధ్వర్యంలో బ్లూప్రింట్ తయారు చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. జిల్లాలో పరిస్థితులు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టరును అడిగారు.

అభివృద్ధికి ఊతం

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, నిధుల కొరత, జిల్లాపై శీతకన్ను వెరసి కడప జిల్లాలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో ఉంది. ప్రతిపక్ష నేత సొంత జిల్లా కావడంతో వైఎస్ జగన్‌ను ఎదుర్కొనేందుకు హామీల వర్షం కురిపించిన టీడీపీ నేత చంద్రబాబు గెలిచిన తరువాత ఇటు వైపు చూడటమే మానేశారు. జిల్లా ప్రజానీకంలోనూ ఒక రకమైన నిస్తేజం ఆవరించింది. ఈ పరిస్థితుల్లో న్యూఇండియా పథకం ద్వారా జిల్లాలకు మేలు జరుగుతుందని నమ్మకం వీరిలో చిగురించింది. వాస్తవానికి జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నా వాటిని వినియోగించుకునే రీతిలో తగు ప్రణాళిక, ఆర్థిక సాయం లేకపోవడంతో వెనుకబడిన జిల్లాగానే మిగిలిపోయింది.



అరకొర నీటికే పరిమితమవుతున్న బ్రహ్మంసాగర్

కడపకు కీర్తి

- న్యూ ఇండియా పథకానికి జిల్లా ఎంపిక
- కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు
- 2022 నాటికి సంపూర్ణ అభివృద్ధే లక్ష్యం
- ప్రణాళిక తయారీ చేయనున్న ప్రత్యేకాధికారి

- జిల్లాలో దాదాపు 1.80 లక్షల హెక్టార్ల సాగు భూమి ఉన్నా కరువుతో పంటలు పెట్టలేని పరిస్థితి. గత నాలుగేళ్లుగా ఇదే దుస్థితి. ప్రధానంగా వరి, వేరుశనగ, ప్రత్తి, ప్రొద్దుతిరుగుడు వంటి పంటలతో పాటు అరటి, మామిడి, బత్తాయి సాగు చేపడుతున్నారు. సాగు బాగున్నా పండిన పంట అమ్ముకునేందుకు సరైన మార్కెటింగ్ సౌకర్యం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- జిల్లా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలంటే వ్యవసాయరంగం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలి. గాలేరి-నగరి, సర్వారాయసాగర్, హంద్రీ-నీవా, తెలుగుగంగ తదితర ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో రైతులకు ఉపయోగపడటం లేదు. వీటిని పూర్తిగా వినియోగంలోకి తీసుకు రావడంతో పాటు కొత్త ప్రాజెక్టుల రూపకల్పన జరిగి ప్రతి ఎకరా భూమికి



శాశ్వత సాగునీటి వనరులు కల్పిస్తే అభివృద్ధి సాధ్యమని నిపుణులు భావిస్తున్నారు.
- రైల్వే కోడూరు, పులివెందుల, కడప తదితర ప్రాంతాల్లో పారిశ్రామిక వాడలున్నా చెప్పుకోదగ్గ పరిశ్రమలు మాత్రం లేవు. ఉన్న వాటిలో చాలా వరకు మూత పడగా జమ్మలమడుగు ప్రాంతంలో చేపట్టాల్సిన ఉక్కు పరిశ్రమ ఆదిలోనే ఆగిపోయింది. పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

పర్యాటక ప్రాంతాలకు కొదవ లేదు

దేవుని కడప, బ్రహ్మంగారి మఠం, ఒంటిమిట్ట, గండి ఆంజనేయస్వామి, నందలూరు సౌమ్యనాథేశ్వరుడుతో పాటు పలు పర్యాటక ప్రాంతాలున్నా టీడీపీ పాలనలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. గత నాలుగేళ్లలో ప్రభుత్వం కనీసం రూ.కోటి అయినా పర్యాటక రంగానికి కేటాయించ చలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కడప ఎయిర్‌పోర్టు ప్రారంభించినా నాలుగు రోజులు మూత, మళ్లీ ప్రారంభం అన్నట్లుగా ఉంది. విద్యాభివృద్ధి పరిస్థితి కూడా అలానే ఉంది. జిల్లాలో రిమ్స్ వైద్యశాల, దంతవైద్యశాల, యోగివేమన యూనివర్సిటీ, ట్రిపుల్‌ఐటీ ఉన్నా అభివృద్ధి మాత్రం జరగలేదు. నాడు వైఎస్ హయాంలో చేసిన ప్రారంభాలతో నేటికి కాలం గడుపుతున్నారు. విద్యాబోధన దిశగా కార్యాచరణ సిద్ధం చేసి ఈ మేరకు అభివృద్ధి చేయాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

ప్రాజెక్టులు పూర్తయితేనే



రాష్ట్ర విభజన సమయంలో రాయలసీమ జిల్లాలను వెనుకబడిన వాటిగా గుర్తించారు.ఇందులో కడప విషయాన్ని శ్రీకృష్ణ కమిటీ సైతం స్పష్టంగా పేర్కొంది. టీడీపీ మంత్రులు, నేతలు దీనిపై ఎలాంటి ఒత్తిడి తేవడంలేదు. తాజాగా న్యూ ఇండియా పేరిట వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేయడం సవతితల్లి ప్రేమ చూపడమే. జిల్లాలో ప్రధాన రంగమైన వ్యవసాయానికి సాగునీటిని అందించాలంటే తక్షణమే ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరం ఉంది.

–డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ

వ్యవసాయాన్ని ఆదుకోవాలి



జిల్లాలోని పంట భూములలో సగభాగానికి మాత్రమే నీటి వనరులున్నాయి. గాలేరి-నగరి, హంద్రీ-నీవా ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి. దీనివల్ల జిల్లాలోని రెండు లక్షల ఎకరాలకు నీటి వసతి లభించే అవకాశం ఉంది. ఇంకా అనువు కాని ప్రాంతాల్లో ఎత్తిపోతలు, మినీ ప్రాజెక్టులు, భారీ చెక్‌డ్యాంలు,మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్లు నిర్మించాలి. ఇంకా పండ్ల పరిశ్రమలు అభివృద్ధి చేయాలి.

–సంబటూరి ప్రసాదరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు

పస లేని బీమా!

▶ మొదటిపేజీ తరువాయి

రైతులు ప్రధాన పంటైన బుడ్డశనగకు ప్రీమియం చెల్లించారు. ఆ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా బ్యాంకుల్లో రుణం పొందిన రైతులు ప్రీమియం చెల్లించినా బీమా రాక పోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని మెజార్టీ రైతులకు బీమా పరిహారం ఖాతాలకు పడకపోవడంతో ఈ జన్మభూమిలో అధికారులను నిలదీస్తామని హెచ్చరిస్తున్నారు. జిల్లాలో 2016 రబీ సీజన్‌లో బుడ్డశనగ పంటను ప్రధాని ఫసల్ బీమా యోజన కింద చేర్చారు. ఈ పంటలకు ప్రీమియం ఐసీఐసీఐ లాంబార్డ్ పేరు మీద చెల్లించాలని, ఇందులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ)లోని వెలుగు సీఎలకు ప్రీమియం చెల్లించి రశీదు పొందాలే చూడాలని ప్రభుత్వం జిల్లా వ్యవసాయశాఖకు పంపిన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆ ప్రకారం జిల్లాలోని వ్యవసాయాధికారులు ప్రచారం చేశారు. అందుకు అనుగుణంగా రైతులు వెలుగులోని సిబ్బందికి ప్రీమియం చెల్లించారు.

52వేల హెక్టార్లలో పంట నష్టం

జిల్లాలో రబీలో బుడ్డశనగ సాధారణ సాగు 80,574 హెక్టార్లుకాగా ఇందులో 57,695 హెక్టార్లలో పంట సాగైంది. అయితే పంటసాగు సమయంలో కురిసిన వర్షం ఆ తర్వాత వానలు పడలేదు. దీంతో 52వేల హెక్టార్లలో పంట దెబ్బతిన్నది. దీనికిగాను బ్యాంకుల్లో రుణం పొందిన రైతులు రూ.ల క్షల్లో ప్రీమియం చెల్లించారు. అయితే పంటల బీమా ఇప్పుడు రూ.170 కోట్లు మంజూరు చేశారు. రైతుల ఖాతాలకు బీమా చేరుతోందని అధికారులు ఒక పక్క ప్రకటిస్తుండడంతో రైతులు బ్యాంకులకు వెళ్లి ఆరా తీయగా చాలామందికి డబ్బులు పడలేదని తెలిపోయింది. దీనిపై ఇప్పటికే అటు పెద్దముడియం, ఇటు వీరపునాయునిపల్లె మండల రైతులు ఆందోళన చేశారు. అలాగే జిల్లా ఉన్నతాధికారులను కలిసి తమ సమస్యను విన్నవించారు. అయినా ఉన్నతాధికారులు ఏ మాత్రం స్పందించక పోవడంతో ఎలాగైనా సరే ఈ జన్మభూమి కార్యక్రమంలో అధికారులను నిలదీయాలని ఉన్నామని ఆయా మండలాల రైతులు తెలిపారు.



పంటకోత ప్రయోగం చేస్తున్న వ్యవసాయాధికారులు (ఫైల్‌ఫోటో)

ప్రీమియం రూ.300 వచ్చింది రూ.100

కాశినాయన మండలంలో ఎకరా శనగపంటకు 50 కేజీలు దిగుబడి వచ్చిందని ధ్రువీకరించి వ్యవసాయాధికారులు బీమా కంపెనీకి నివేదికలు అందజేశారు. అయితే బీమా కంపెనీ జిల్లాలోని మిగతా మండలాలకు ఎకరా శనగపంటకు బీమా రూ.15 వేల నుంచి రూ.18వేలు అందించింది. అయితే కాశినాయన మండలంలో మాత్రం ఎకరాకు రూ.100ల నుంచి రూ.200లు జమ అయినట్లు అధికారులు చెబుతున్నారు. ఎకరాకు బీమా రూ.300లు చెల్లిస్తే రూ.100లు జమ చేయడమేమిటని ప్రశ్నిస్తే వ్యవసాయాధికారులు చేతులెత్తేస్తున్నారు.

రెండెకరాల్లో సాగుచేస్తే రూ.300 వేశారు

నేను రెండు ఎకరాల్లో శనగపంటను సాగుచేశాను. ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజన కింద రూ.600లు చెల్లించి బీమా చేశాను. వ్యవసాయాధికారులు పంటను పరిశీలించి పంట నష్టపోయానని ధ్రువీకరించారు. నాకు అకౌంట్‌లో రూ.300లు మాత్రమే బీమా సొమ్ము జమ చేశారు.

–చిన్నగురివిరెడ్డి, రైతు, చిన్నాయపల్లె, కాశినాయన మండలం

పంట నష్ట వివరాలను అందజేశాం


రైతులు ఫసల్‌బీమా యోజన కింద బీమా చేశారు. వారి వివరాలను జిల్లా అధికారులకు, బీమా అధికారులకు తెలియచేశాం. బీమా అధికారులు కూడా పంటలను పరిశీలించారు. అయితే ప్రస్తుతం రైతుల ఖాతాల్లో బీమా పరిహారం దారుణంగా జమ అయిందని రైతులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం.

– క్రిష్ణమూర్తి, ఏడీఏ, పోరుమామిళ్ల

డీఎడ్ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్

▶ మొదటిపేజీ తరువాయి

ఉండగా, అందులో ఉపాధ్యాయ విద్యా శిక్షణ పొందుతున్న ఛాత్రోపాధ్యాయులకు ఫైనల్ ఇయర్ పరీక్షలు రెండు పరీక్షా కేంద్రాల్లో జరుగుతున్నాయి. అయితే నేతాజీ సర్కిల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో 146 మంది , డైట్ (జిల్లా విద్యా శిక్షణ కేంద్రం)లో 240 మంది పరీక్షలు రాస్తున్నారు. అధికారుల సహకారంతో కాపీయింగ్ మూడు పూవులు, ఆరు కాయలుగా జరుగుతోంది. గుట్టుచప్పుడు కాకుండా బయట నుంచి వచ్చే స్లిప్పులు, వెంట తెచ్చుకున్న, అధికారులు ఇచ్చిన స్లిప్పులను దర్జాగా పెట్టుకుని అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉండిపోవడం విశేషం. డైట్ పరీక్షా కేంద్రం చీఫ్‌గా ఓబుల్‌రెడ్డి, డిపార్టుమెంట్ అధికారిగా రెడ్డిగోపాల్‌రెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చీఫ్‌గా దేవరాజులురెడ్డి, డిపార్టుమెంట్ అధికారిగా కృష్ణయ్య విధులు నిర్వహిస్తున్నారు. అధికారుల, ఇన్విజిలేటర్ల సహకారంతోనే ఇలా మాస్ కాపీయింగ్ ముమ్మరంగా జరుగుతోందని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం చీఫ్ దేవరాజులురెడ్డిని వివరణ కోరగా ఎలాంటి మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహించడం లేదని చెప్పడం విశేషం.



కిటికీలో నుంచి బయటకు పడేసిన స్లిప్పులు

పంది దాడిలో బాలుడికి గాయాలు

బద్వేలు అర్బన్ : స్థానిక మహబూబ్‌నగర్‌లో సోమవారం పంది దాడి చేసిన ఘటనలో చిన్నారికి గాయాలయ్యాయి. మహబూబ్‌నగర్‌లో నివసించే అబ్దుల్‌రహీం కుమారుడైన అహమ్మద్ అస్లాం అనే రెండేళ్ల బాలుడు ఇంటి ముందు ఆడుకుంటుండగా ఒక్కసారిగా పంది వచ్చి దాడి చేసి బాలుడిని లాక్కుని వెళ్తుండగా బాలుడి తల్లి హసీనా పందిని అదిలించే క్రమంలో ఆమెపై కూడా దాడి చేసింది. వెంటనే స్థానికంగా ఉన్న కొందరు యువకులు పెద్దగా కేకలు వేసి పందిని తరిమివేశారు. గాయపడిన బాలుడికి ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించారు. కాగా పందులు అధికమయ్యాయని మున్సిపల్ అధికారులకు ఎన్నిమార్లు తెలిపినా స్పందించడం లేదని స్థానిక మహిళలు వాపోయారు.



గాయపడిన బాలుడు

డెంగీతో బాలుడు మృతి

జమ్మలమడుగు: మండల పరిధిలోని మోరగుడి గ్రామం శ్రీరాముల పేటకు చెందిన 12 సంవత్సరాల బాలుడు జితేంద్రారెడ్డి డెంగీతో మృతి చెందాడు. కొన్నిరోజుల క్రితం జ్వరం రావడంతో స్థానిక ప్రైవేట్ ఆసుపత్రుల్లో చూపించారు. రక్తకణాలు తగ్గిపోవడంతో వెంటనే కర్నూలులోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ రెండు రోజుల నుంచి చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మరణించాడు. కాగా ఈ విషయమై మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు గీతను అడగగా బాలుడు డెంగీతో మృతి చెందిన విషయం తమ దృష్టికి రాలేదన్నారు.


భాస్కర్


గిరి


లక్ష్మీనరసింహ, కార్తీక్ అలియాస్ భార్గవ్


బ్రహ్మానందరెడ్డి

సంబరాల వేళ.. మృత్యుహేల

- కొత్త సంవత్సరంలో అడుగిడిన కొద్ది క్షణాల్లోనే రోడ్డు ప్రమాదం
- ఐదుగురు దుర్మరణం , ఇద్దరికి తీవ్ర గాయాలు
- న్యాయం చేయాలంటూ మృతదేహాలతో రోడ్డెక్కిన గ్రామస్తులు


ప్రధాన రహదారిపై ఆందోళన చేస్తున్న గ్రామస్తులు (ఇన్‌సెట్) రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలం

పెండ్లిమర్రి : నూతన సంవత్సర వేడుకలను జరుపుకుంటున్న యువకులపైకి కారు దూసుకురావడంతో ఐదుగురు మృత్యువాత పడ్డారు. పెండ్లిమర్రి మండలంలో జరిగిన ఈ సంఘటన వివరాలు గ్రామస్తులు, పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఇందిరానగర్ గ్రామానికి చెందిన భాస్కర్, గిరి, లక్ష్మీనరసింహ, కార్తీక్(భార్గవ్), వెంకట సుమంత్, కల్యాణ్‌లు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆదివారం అర్థ రాత్రి గ్రామంలో కేక్‌ను కట్ చేశారు. రోడ్డుపై వచ్చి అందరికీ పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చలి ఎక్కువగా ఉండడంతో రోడ్డు పక్కన మంటలు వేసి చలి కాచుకుంటుండగా వేంపల్లె వైపు నుంచి కారు(ఏపీ04బీఎఫ్8439) వేగంగా వచ్చి వారిపై దూసుకెళ్లింది. ఈ ఘటనలో బి.భాస్కర్(27), సి.గిరి(16), ఎస్. లక్ష్మీనరసింహ(14), బి. కార్తీక్ (12)లు అక్కడికక్కడే మృతి చెందారు. వెంకటసుమంత్(10), కల్యాణ్(9) అనే చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. కారులో ఉన్న బ్రహ్మానందరెడ్డి(28) మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు కడప డీఎస్పీ మాసుంబాషా, సీఐ హేమసుందర్‌రావు, ఎస్ఐ రోషన్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు.

గ్రామంలో విషాద ఛాయలు

నూతన సంవత్సరం రోజు గ్రామానికి చెందిన నలుగురు ఒకేసారి మృతి చెండడంతో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామంలో ఉన్న వారందరు నిరుపేదలు. ప్రతి రోజు వ్యవసాయ కూలి పనులు చేసుకొనే వారు. అలాంటి వారు మృత్యువాత పడటంతో ఆ కుటుంబాల పరిస్థితి దయనీయంగా తయారైంది. భాస్కర్ ఆటో నడుపుకుంటు జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వెంకటయ్య, అంజమ్మల కుమారుడు గిరి వ్యవసాయ కూలి పనులకు వెళ్లేవాడు . చేతికి అందివచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపించారు. లక్ష్మీనరసింహ, కార్తీక్(భార్గవ్)లు ఇద్దరు నందిమండలం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9, 7వ తరగతి చదువుతున్నారు. అప్పుడే మీకు నూరేళ్లు నిండాయా నాయనా అంటూ తల్లిదండ్రులు మృతదేహాల మీద పడి విలపిస్తుంటే ప్రతి ఒక్కరూ కంట తడిపెట్టారు.

న్యాయం చేయాలని ఆందోళన

రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన నలుగురు మృతి చెండడంతో గ్రామస్తులు ఆగ్రహంతో సోమవారం సాయంత్రం మృతదేహాలను కడప–పులివెందుల ప్రధాన రహదారిలో రోడ్డుకు అడ్డంగా పెట్టి న్యాయం చేయాలని ఆందోళన చేపట్టారు. దాదాపు గంటపాటు రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రోషన్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి విషమించడంతో కడప ఆర్డీఓకు సమాచారం ఇచ్చారు. కడప ఆర్డీఓ దేవేంద్రారెడ్డి అక్కడికి చేరుకుని ప్రభుత్వం తరుపున తక్షణ సహాయం కోసం రూ. 5వేలు అందజేస్తామన్నారు. బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

నాయానా భాస్కరా.. ఒక్కసారి లేచి రారా..

రిమ్స్ ఆవరణంలో మిన్నంటిన మృతుల కుటుంబాల ఆక్రందనలు

కడప అర్బన్ : కొత్త సంవత్సరం వేళ అందరూ ఉన్నారే... రేయ్ భాస్కరా నీవు లేకుండా పోతివిరా... పిల్లలు ఏం గతి కానురా... అంటూ తీవ్రస్థాయిలో గంగులయ్య వెక్కి, వెక్కి ఏడ్చాడు. తిరిగి రాని లోకాలకు తన కుమారుడు వెళ్లి పోయాడనే నిజాన్ని జీర్ణించుకోలేని ఆ తండ్రి ఆవేదనతో కుమారుడి కోసం విలపించాడు. మృతుల కుటుంబీకుల ఆవేదన.. ఆర్తనాదాలతో రిమ్స్ ఆవరణమంతా విషాదంలో నిండిపోయింది. నూతన సంవత్సరం అన్నమాటే గానీ, అందరి ముఖాల్లో విషాదం అలుముకుంది.

- పెండ్లిమర్రి మండలం ఇందిరానగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలో కోల్పోయిన వారి మృతదేహాలను రిమ్స్ మార్చురీకి తరలించారు.
- ఈ ప్రమాదంలో మృతి చెందిన భాస్కర్ తండ్రి గంగులయ్య తీవ్రంగా స్పందించారు. భార్య రాజేశ్వరి, పిల్లలు అఖిల, అంజన్ కుమార్‌లు ఏం గతి కానురా...! నీకోసం అందరం వచ్చాము రా ... నాయనా..ఒక్కసారి లేచి రారా అంటూ రిమ్స్ మార్చురీ వద్ద గుండెలవిసేలా రోదించాడు. భాస్కర్ భార్య రాజేశ్వరి, బంధువులు ఏడ్చి, ఏడ్చి సొమ్మసిల్లి పడిపోయారు... వారిని ఓదార్చిడం ఎవరి తరమూ కాలేదు.


భాస్కర్ మృతితో అనాథలైన పిల్లలు అఖిల్, అంజన్‌కుమార్

- సోమవారం మధ్యాహ్నం కడప రిమ్స్‌లో ఐదు మృతదేహాలకు పోస్ట్ మార్టం నిర్వహించారు. కడప రూరల్ సీఐ హేమసుందర్ రావు, పెండ్లిమర్రి ఎస్ఐ ఎస్‌కె రోషన్, చింతకొమ్మదిన్నె ఎస్ఐ హేమకుమార్‌లు తమ సిబ్బందితో వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


రిమ్స్ మార్చురీ వద్ద మృతుల బంధువుల రోదనలు

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

సంబేపల్లె : మండలంలోని గురిగింజకుంట గ్రామం దళితవాడకు చెందిన సుశీల(28) అనే మహిళ సోమవారం అనుమానాస్పద స్థితిలో బావిలో పడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ సయ్యద్ హాషం కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గురిగింజకుంట గ్రామం దళితవాడకు చెందిన సగినాల సుశీల భర్త శేఖర్ మూగజీవాలను మేపుకుంటూ జీవనం సాగించేవాడు. 8 ఏళ్ల క్రితం వీరికి వివాహమైంది. ఆదివారం రాత్రి సుశీల బావిలో శవమై తేలడం పలు అనుమానాలకు తావిస్తోంది. విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతురాలి తల్లి సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి అపర్ణ, బబ్లు, సాయి అనే పిల్లలు ఉన్నారు.


మృతిచెందిన సుశీల

అంతటా సంతోషం... ఆ ఇళ్లలో విషాదం..

శోకసంద్రంలో మైదుకూరు రోడ్డు ప్రమాదం మృతుల కుటుంబాలు

మైదుకూరు టౌన్ : నూతన సంవత్సర వేడుకలను అన్ని కుటుంబాలు సంతోషంగా జరుపుకుంటుంటే ఆ కుటుంబాలు మాత్రం శోక సంద్రంలో మునిగిపోయాయి. డిసెంబర్ 31 రాత్రి మైదుకూరు పట్టణంలో ట్రాన్స్‌కో వాహనం(క్యాంపర్ డ్రైవర్ తప్పతాగి జనాలపై వెళ్లడంతో రామిశెట్టి రవికుమార్, సుబ్బరాయుడు, దేవగుడి రాముడు మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. ఆదివారం సెలవు దినం అయినా వాహనాన్ని ఎందుకు బయటకు తెచ్చాడు.. వాహనాన్ని డ్రైవర్‌కు ఇచ్చే సమయంలో మద్యం సేవించి ఉన్నాడా...? లేదా..? అని ట్రాన్స్‌కో అధికారులు చూడకుండానే అతనికి వాహనం ఎందుకు ఇచ్చారు.. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని బాధిత కుటుంబాల వారు బోరున విలపిస్తున్నారు. వాహనాన్ని పోలీసులు నాలుగు రోడ్ల కూడలిలో అడ్డుకున్నా ప్రమాదం జరిగి ఉండేది కాదనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా నిర్లక్ష్యం ముగ్గురి నిండు ప్రాణాలను బలిగొందని చెప్పవచ్చు.


సుబ్బరాయుడు మృతదేహం వద్ద విలపిస్తున్న బంధువులు

భోజనం చేసేందుకు వెళ్తూ..

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక జమ్మలమడుగు బైపాస్ రోడ్డులో సోమవారం ఆటో ఢీ కొన్న సంఘటనలో నేతి కొండారెడ్డి (52) మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొండారెడ్డి ఈశ్వరరెడ్డినగర్‌లోని వేమానగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతను జమ్మలమడుగు బైపాస్ రోడ్డులో టీ, కూల్‌డ్రింక్‌షాపు నిర్వహిస్తున్నాడు. సోమవారం స్కూటీలో అతను భోజనం చేసేందుకు ఇంటికి వెళుతున్న సమయంలో ఆటో ఢీ కొంది. ఈ సంఘటనలో అతను అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సంఘటన స్థలంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. మృతునికి భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు రాఖీ, కుమార్తె సుకన్య ఉన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ రెడ్డి సురేష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.



మృతి చెందిన నేతి కొండారెడ్డి

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.

మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.



కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. అప్పుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

ఉచితంగా ఈసీ, సీసీ పత్రాలు

- రిజిస్ట్రేషన్ల శాఖలో సంస్కరణలకు శ్రీకారం
- ఇంటి నుంచే పత్రాలు పొందే అవకాశం



కడప కోటిరెడ్డి సర్కిల్ :

రిజిస్ట్రేషన్ శాఖలో సేవలపై ప్రభుత్వం నిర్ణయించిన రుసుములకు క్షేత్రస్థాయిలో వసూలు చేసే వాటికి సంబంధమే ఉండడం లేదు. రిజిస్ట్రేషన్ల కార్యాలయానికి వెళితే నిలువు దోపిడీ తప్పదన్న ఆందోళన సర్వత్రా నెలకొంది. వీటికి చెక్ పెట్టే దిశగా ప్రభుత్వం కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. కీలకమైన ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ), సర్టిఫైడ్ కాపీలను ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో ఈ – సేవలు పొందే దిశగా చర్యలు చేపట్టింది. జిల్లాలో కడప, ప్రొద్దుటూరుల్లో ఉన్న ప్రధాన రిజిస్ట్రార్ల కార్యాలయాలున్నాయి. వీటితో పాటు సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయాలు 16 వరకు ఉన్నాయి. ఈ కార్యాలయాల్లో భూములు, స్థలాలు, ఆస్తుల క్రయ, విక్రయాలు చేస్తుంటారు.

ప్రజలకు తొలగనున్న భారం

భూములు, స్థలాలకు సంబంధించిన ఈసీ, సీసీలకు ఎలాంటి రుసుం చెల్లించకుండా ఉచితంగా అందనున్నాయి. నిన్నటి వరకు ఈసీకి రూ.250, సీసీకి రూ.500 చెల్లించాల్సి వచ్చింది. అయితే వీటిని రిజిస్ట్రేషన్ల కార్యాలయాల్లో ఇష్టారాజ్యంగా అధికారులు వసూలు చేసే వారనే ఆరోపణలు ఎప్పటినుంచో వినిపిస్తూ వస్తున్నాయి. వీటి ద్వారా ప్రభుత్వానికి ఏటా రూ.40 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. వీటిని ఉచితంగా అందిస్తే ఖజానాకు లోటు ఏర్పడనుంది. ఈ విషయాన్ని రిజిస్ట్రేషన్లశాఖ అధికారులు ప్రస్తావించినా ప్రభుత్వం మాత్రం అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఈసీ...సీసీలు ఏం చెబుతాయంటే..

ఈసీలో ఒక ఆస్తికి సంబంధించి ఎన్ని లావాదేవీలు జరిగాయి, అది ఎవరి పేరు మీద ఉంది, ఎవరి నుంచి ఎవరు కొనుగోలు చేశారు? తదితర పూర్తి వివరాలు ఉంటాయి. సీసీలో ఒక ఆస్తికి సంబంధించిన ఆస్తిపోయినా, సకాలంలో కనిపించక పోయినా సర్టిఫైడ్ కాపీ అవసరం అవుతుంది. అయితే ఈసీ, సీసీలు పొందాలంటే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోగానీ, మీ–సేవ కేంద్రంలోగానీ దరఖాస్తు చేసుకోవాలి. వీటి కోసం క్రయ విక్రయదారులు, వ్యాపారులు, యజమానులు, డాక్యుమెంట్ రైటర్లను ఆశ్రయిస్తుంటారు. ఇదే అదునుగా భావించిన కొందరు డాక్యుమెంట్ రైటర్లు... సంబంధిత రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు, సిబ్బందితో కుమ్మక్కై ప్రభుత్వ రుసుం కంటే అధికంగా వసూలు చేస్తూ వారిని దోపిడీ చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దోపిడీకి చెక్ పెట్టేందుకు నూతన విధానాన్ని అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం జీవోలో పేర్కొంది.

ఈ విధానం పేద ప్రజలకు ప్రయోజనం



ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానంలో ఎలాంటి రుసుం చెల్లించకుండా ఇంటర్నెట్ సౌకర్యంతో సంబంధిత రిజిస్ట్రార్ డిజిటల్ సంతకంతో ఈసీ, సీసీలను పొందే వీలు కల్పించారు. ఇదివరకు ఈసీ, సీసీ కావాలని ఎవరైనా వస్తే వాటికి తగ్గట్లు రుసుం చెల్లించాల్సి ఉండేది. నూతన విధానం అమలైతే జిల్లా నుంచి ఏడాదికి రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు ఆదాయానికి గండి పడే అవకాశం ఉంది. దీనివల్ల పేద ప్రజలు ప్రయోజనం పొందుతారు.

–దామోదర్‌రావు, జిల్లా రిజిస్ట్రార్, కడప.

సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర

రిజిస్ట్రేషన్లశాఖలో కొత్త సంస్కరణల కారణంగా సబ్ రిజిస్ట్రార్ల అధికారాలకు కత్తెర పడనుంది. ఇంటర్నెట్ సదుపాయం ఉంటే ఇంటి నుంచే ఈసీ, సీసీలకు ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చు. వీటిని ఉచితంగా, ఇబ్బందులు లేకుండా అందజేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విధానం అమలు ఈ నెల నుంచే ప్రారంభమైంది.

సిలంబంకు కడప క్రీడాకారుల ఎంపిక



క్రీడాకారులతో అసోసియేషన్ ప్రతినిధులు

కడప కోటిరెడ్డి సర్కిల్ : ఢిల్లీలో ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే సిలంబం 63వ స్కూలు గేమ్స్ జాతీయస్థాయి పోటీలకు కడప జిల్లా క్రీడాకారులు ఎంపిక కావడం సంతోషదాయకమని సిలంబం అసోసియేషన్ చైర్మన్ శివకృష్ణమూర్తి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారని, వీరంతా మంచి ప్రతిభ కనబరచి పతకాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పల్లవి, ఉషారాణి, జునేద్, అవినాష్, మల్లికార్జున తదితరులు పోటీలలో పాల్గొనేందుకు వెళ్లారు.

రాష్ట్ర ఉత్తమ హెచ్ఎంగా సైరాబాను ఎంపిక



డి. సైరాబాను

చిన్నమండెం(రాయచోటి రూరల్) : చిన్నమండెం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న డి.సైరాబాను రాష్ట్ర ఉత్తమ హెచ్ఎంగా ఎంపికైంది. ఈ మేరకు సోమవారం సర్వశిక్షా అభియాన్ వారు విడుదల చేసిన జాబితాలో ఆమెకు చోటు దక్కింది. సావిత్రి బాయ్ పూలే అవార్డుల విభాగంలో రాష్ట్ర ఉత్తమ హెచ్ఎంగా ఎంపికైన సైరాబానుకు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ నెల 3వ తేదీన వైజాగ్‌లో సీఎం చేతుల మీదుగా ఆమె ఈ అవార్డు తీసుకోనుంది.

ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి



కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్మన్ గూడూరు రవి

కడప ఎడ్యుకేషన్ : జిల్లా ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖశాంతులతో ఉండాలని జెడ్పీ చైర్మన్ గూడూరు రవి ఆకాంక్షించారు. కడప నగరం జెడ్పీ కార్యాలయంలోని తన చాంబర్‌లో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేకు కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, పంటలు బాగా పండాలని కోరుకున్నారు. అనంతరం జెడ్పీ చైర్మన్‌కు జెడ్పీ సిబ్బందితోపాటు పలు మండలాలకు చెందిన జెడ్పీ ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పీఆర్సీ అరియర్స్ విడుదల చేయాలి

కడప ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీ అరియర్స్‌ను విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ఆ సంఘ నాయకులు ఆర్‌జేడీ, డీఈఓలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్యాలెండర్, డైరీలను డీఈఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, బాలానాయుడు పాల్గొన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –ఖాళీ లేవు, రూ.50 గదులు–ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు, రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు : సహస్ర దీపాలంకరణ –ఖాళీ లేవు
వసంతోత్సవం–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు
మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

వైఎస్సార్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం
31.2°/17.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులిటెన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేసీఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటాన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం




జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్త్ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్



రాత మారని

పాత బస్టాండ్



పాత బస్టాండులో పెచ్చులూడి దర్శన మిస్తునన్న కడ్డీలు

- పెచ్చులూడుతున్న భవనం పైకప్పు
- మరమ్మతులకు నోచుకోని దుకాణాల గదులు
- ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

కడప వైఎస్ఆర్ సర్కిల్ :

కడప నగరంలోని పాత బస్టాండ్ రాత మారడంలేదు. ఎవరూ దీని గురించి పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. బస్టాండ్ ఆవరణలో సరిపడా కుర్చీలు లేవు. దీంతో బస్సులకోసం వేచిచూసే ప్రజలు కాళ్ల కాయలు కాచేలా నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. గుక్కెడు మంచినీళ్లు కావాలంటే సమీపంలోని హోటళ్లను ఆశ్రయించాల్సిందే. ఇక్కడి దుకాణాల గదులు అధ్వానంగా మారాయి. పై కప్పు పెచ్చులూడుతోంది. కడ్డీలు దర్శన మిస్తున్నాయి.గతంలో పెచ్చులూడి పడటంతో తృటిలో ప్రమాదం తప్పింది. టీవీల కోసం బాక్స్‌లు ఉన్నా టీవీలు ఏర్పాటు చేయలేదు. ఆర్టీసీకి ఆదాయం ఉన్నా.. ఎందుకీ నిర్లక్ష్యం.? అని సగటు ప్రయాణికుడు మనోవేదనకు గురవుతున్నాడు. దుకాణాల గదులు బాగు చేయించాలని పలుమార్లు అధికారులకు కోరినా ఫలితం లేదని నిర్వాహకులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పదించి పాతబస్టాండు అభివృద్ధికి కృషి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.



కూర్చొనేందుకు కూర్చీలు లేక నిలబడిన ఉన్న ప్రయాణికులు

గదులు బాగు చేయించాలి



పాతబస్టాండులో ఉన్న గదులు అధ్వానంగా ఉన్నాయి.పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో అక్కడ నిలబడాలంటే ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించాలి.గదులు బాగు చేయించాలి.

– కిరణ్, ప్రయాణికుడు

కుర్చీలు ఏర్పాటు చేయాలి



ఎంతోమంది ప్రయాణికులు ఇక్కడి నుంచే వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఇక్కడ సౌకర్యాలు సరిగా లేవు. కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయలేదు. దీంతో వేచి ఉండేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.అధికారులు స్పందించి గదులు బాగు చేయించాలి.

– సుబ్బలక్షుమ్మ, ప్రయాణికురాలు

అధికారులు స్పందించాలి



పాతబస్టాండు భవనం పైకప్పు పెచ్చులూడి ప్రమాదకరంగా మారింది. ఇప్పటికే రెండు సార్లు పెచ్చులూడి పడటంతో ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. అయినా అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి. – అశోక్, స్థానికుడు, కడప నగరం

ఘనంగా సురేష్‌బాబు జన్మదిన వేడుకలు



సురేష్‌బాబుకు, ఆయన తనయునికి శుభాకాంక్షలు తెలుపుతున్న బంధుమిత్రులు

కడప కార్పొరేషన్: ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర నిపుణులు ఎం. సురేష్‌బాబు, ఆయన తనయుని జన్మదిన వేడుకలు సోమవారం ఎన్‌జీఓ కాలనీలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం పేద మహిళలకు చీరెలు, పురుషులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతభాగం దానం చేస్తే ఆత్మ సంతృప్తి కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేచల్, కిషన్ యూత్ సుదాత, రేష్మా, శోభారాణి, నిర్మలా దేవి పాల్గొన్నారు.

బాల్యం నుంచే ధార్మిక చింతన అవసరం

కడప కల్చరల్ : నేటితరం బాలలకు ధార్మిక చింతన ఎంతైనా అవసరమని వసీల సంస్థ డైరెక్టర్, ఉర్దూకవి షకీల్ అహ్మద్ తెలిపారు. స్థానిక బిస్మిల్లానగర్‌లోని ఫర్హాన్ హైస్కూలులో సోమవారం నిర్వహించిన నాతియా కవితల పోటీ బహుమతి ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు.నగర ప్రముఖులు క్రీసెంట్ జిలానీ, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉలమా, అయిమ్మ కమిటీ అధ్యక్షులు మౌలానా మౌల్వి గౌస్ అహ్మద్ హుసేనీ నిజామి మాట్లాడారు. ప్రవక్తపై నాత్ గీతాలు, కవితా రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సయ్యద్‌షా బదురుద్దీన్ బుఖారి, సయ్యద్ సుహైల్ తదితరులు పాల్గొన్నారు.

మాతృభూమిని పచ్చగా మారుస్తున్న బాబు

– వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర నాయకులు శివశంకర్

కడప కార్పొరేషన్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పసుపుమయం చేయాలనుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు తుమ్మలకుంట శివశంకర్ ఒక ప్రకటనలో విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలన్నీ కేవలం పచ్చచొక్కాలు వేసుకున్నవారికే కేటాయిస్తున్నారన్నారు. రాజధాని పేరిట మూడు పంటలు పండే భూములను అక్రమంగా తీసుకున్నారని విమర్శించారు. ఐదువేల ఎకరాల్లో రాజధాని నిర్మించాల్సి ఉండగా, 33వేల ఎకరాల భూమిని సేకరించి తన వారికి కట్టబెట్టి రైతుల కడుపు కొట్టాడన్నారు. రైతు శ్రేయస్సు కోరి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం కింద ప్రాజెక్టులు చేపట్టి 90శాతం పనులు పూర్తి చేస్తే మిగిలిన పనులు కూడా పూర్తి చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. జగన్ పాదయాత్రతో టీడీపీ నాయకులకు పిచ్చిపట్టిందని ఎద్దేవా చేశారు.

యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

కడప ఎడ్యుకేషన్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఆర్‌జేడీ బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డి, డీఈఓ శైలజలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డైరీ ఉపాధ్యాయులకు ప్రయోజన కరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా అధ్యక్షకార్యదర్శులు విజయకుమార్, సుబ్బరాజులతోపాటు పలువరు నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌జేడీకి శుభాకాంక్షలు

ఆర్‌జేడీ, డీఈఓలకు రాయచోటి మాసాపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆర్‌జేడీ, డీఈఓ కార్యాలయాల్లో వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయులు వెంకటయ్య, బయారెడ్డి, నారాయణరెడ్డి ఉన్నారు.

మానసిక వికలాంగుల కేంద్రానికి వితరణ

కడప కార్పొరేషన్: మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మన సుబ్బరాయుడు సోమవారం నగరంలోని ఆల్‌షిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పలు విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బొమ్మన ఫౌండేషన్ తరుపున పునరావాస కేంద్రానికి బియ్యం బస్తాతోపాటు నిత్యావసర వస్తువులను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బొమ్మన విజయ్, రాజేష్, ఓబుల్‌రెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెద్దలను గౌరవించడం కనీస బాధ్యత

కడప కల్చరల్: పెద్దలను గౌరవించడం మన కనీస బాధ్యత అని పోతుల చిన్న ఓబుల్‌రెడ్డి, కంచెమ్మ స్మారక ట్రస్టు చైర్మన్ పోతుల వెంకట్రామిరెడ్డి దంపతులు అన్నారు. తన తల్లిదండ్రుల పేరిట ఏర్పాటు చేసిన ట్రస్టు ఆధ్వర్యంలో ఆయన ప్రతినెల పౌర్ణమిరోజు వెయ్యి మందికి అన్నదానం చేస్తున్నారు.సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విందు భోజనాన్ని పేదలకు అందజేశారు. పోతుల డిజిటల్ ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి-మా ఊరు కార్యక్రమం

కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ పరిధిలో ఈనెల 2వ తేదీ నుంచి 11 వరకు 50 డివిజన్లలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి కమిషనర్ శివారెడ్డి తెలిపారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు టీవీలో ప్రగతి, సంక్షేమ, కుటుంబ,సామాజిక వికాస అంశాలపై ప్రజలకు తెలియజేస్తారన్నారు. ఆయా డివిజన్లలో నిర్వహించే కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని కోరారు. మంగళవారం కడప నగరంలోని 1,11,22,31,41 డివిజన్లలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు.

ఆటలతో అలరించారు



కడప కల్చరల్ : కడప శిల్పారామంలో నూతన సంవత్సర సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. బద్వేలుకు చెందిన అనూష డ్యాన్స్ అకాడమి విద్యార్థులు ఈ సందర్భంగా నృత్యాలతో అలరించారు. ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో ప్రశంసించి ప్రోత్సహించారు. శిల్పారామం ఏఓ ఖాదర్‌వలీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఎన్‌హెచ్ రోడ్డు పనులను అడ్డుకున్న ప్రజలు



అధికారులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

చింతకొమ్మదిన్నె : కడప–రాయచోటి ప్రధాన రహదారిలోని బుగ్గలేటి పల్లె వద్ద జరుగుతున్న ఎన్‌హెచ్ రోడ్డు విస్తరణ పనులను సోమవారం గ్రామస్తులు అడ్డుకొని కడప నగరంలోని ఆర్అండ్‌బీ కార్యాలయాన్ని ముట్టడించారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా గతంలో ఏర్పాటు చేసిన కొలతల కంటే ఎక్కువగా స్థలాన్ని సేకరిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నష్ట పరిహారాన్ని చెల్లించకండా ఏ విధంగా రోడ్డు నిర్మిస్తారని నిలదీశారు. విషయం తెలుసుకున్న ఆర్అండ్‌బీ డీఈ శ్రీనివాసమూర్తి సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. ముందుగా సూచించిన కొలతల మేరకే రోడ్లను నిర్మిస్తామని, గ్రామస్తులకు సంబంధించిన స్థలంలో నిర్మాణం చేపట్టమని హామీ ఇచ్చారు. అలాగే పంచాయతీకి సంబంధించిన మంచి నీటి బోరును విస్తరణ పనుల్లో తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ బాబురావు నాయుడు

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు పరిశీలించారు. సోమవారం పట్టణంలోని ధ్యాన్ చంద్ క్రీడా మైదానంలోని హెలీప్యాడ్, సమావేశ వేదిక ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సామావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమానికి సీఎం హాజరవుతున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని, శాఖలకు సంబంధించి పూర్తి సమాచారం కలిగి ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా సీఎం పర్యటన విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీఓ నాగన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యనాథేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

నందలూరు : జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రాల్లో ఒకటైన నందలూరు సౌమ్యనాథస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తుల రద్దీతో దేవాలయం కిటకిటలాడింది. జిల్లా నలుమూలల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు తెల్లవారుజామునుంచే భక్తులు బారులు తీరారు. స్వామి దర్శనానికి గంట పాటు వేచి చూడాల్సి వచ్చింది.



అలంకారంలో సౌమ్యనాథస్వామి

టమా'రా'



వేము వద్ద సాగులో ఉన్న టమాట (ఇన్‌సెట్) నాణ్యతగా ఉన్న టమాటలు



జిల్లాలో సాగులో ఉన్న టమాట : 3,500 హెక్టార్లు

పంట కాలం	నెల క్రితం	ప్రస్తుతం : రూ.10కి
5 నెలలు	కిలో రూ.20	మూడు కిలోలు

సాగులో పెట్టిన పెట్టుబడులు : రూ.10 కోట్లకుపైనే

- 20 కేజీల బాక్స్ ధర రూ.40 నుంచి రూ.50
- ధరల్లేక తోటలలో కోతకు ఆసక్తి చూపని రైతులు
- పెట్టుబడులు కూడా దక్కవని ఆందోళన

వేముల :

నెల రోజుల వ్యవధిలోనే అమాంతం టమాట ధరలు పడిపోయాయి. ప్రస్తుతం 20 కేజీల బాక్స్ రూ.40 నుంచి రూ.50 మధ్య పలుకుతోంది. సాగులో పెట్టిన పెట్టుబడులు కూడా దక్కక నష్టాలను చవిచూస్తున్నారు. జిల్లాలో 3,500హెక్టార్లలో టమాట సాగైంది. తోటలో దిగుబడులు చేతికొచ్చే సమయానికి మార్కెట్ ధరలు పడిపోవడంతో రైతులు కలవరపాటుకు గురవుతున్నారు.

ఎకరాకు రూ.30 వేల పెట్టుబడి

టమాట సాగులో ఎకరాకు రూ.30 వేలకు పైనే పెట్టుబడులు పెట్టారు. నర్సరీలలో నుంచి మొక్క 40 పైసల నుంచి 50 పైసలతో కొనుగోలు చేశారు. ఆగస్టు చివర, సెప్టెంబర్ మొదటి వారంలో టమాటను సాగు చేశారు. ఎకరాకు 10 వేల నుంచి 12వేల మొక్కలను నాటారు. పంట సాగు చేసిన నాలుగు నెలలకు దిగుబడులు చేతికొస్తాయి. సాగు మొదలు కోతకు వచ్చేవరకు పెట్టుబడులు తడిసి మోపెడయ్యాయి. తెగుళ్లు సోకకుండా రూ.వేలు ఖర్చు చేసి మందులు స్ప్రే చేశారు.

భారీగా ధరల పతనం

జిల్లాలో పండుతున్న టమాటలను చిత్తూరు జిల్లా మదనపల్లె, కర్ణాటకలోని తుముకూరు, బెంగళూరు, చెన్నై తదితర ప్రాంతాలకు తరలిస్తారు. అయితే మార్కెట్ ధరలు పడిపోవడంతో రవాణా ఖర్చులు, కాయలు కోసినందుకు కూలి ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. నెల రోజుల క్రితం కిలో టమాట రూ.20 ఉండగా.. ఒక్కసారిగా కిలో రూ.3కు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేస్తే దిగుబడులు చేతికొచ్చే సమయానికి ధరలు తగ్గడంతో నిరాశ చెందుతున్నారు.

కోతకు ఆసక్తి చూపని రైతులు

ధరలు తగ్గడంతో టమాటలు కోత కోసేందుకు రైతులు ఆసక్తి చూపడంలేదు. మామూలుగా ధరలు ఉన్నట్లయితే గోలీ సైజులో ఉండే టమాటలకు కూడా గిరాకీ ఉండేది. ప్రస్తుతం తోటలలో ఆపిల్ కాయ సైజులో టమాటలు ఉన్నా ధరల్లేక, అమ్ముకోలేక రైతులు సతమతమవుతున్నారు. ప్రస్తుత ధరలు కొనసాగితే పెట్టుబడులు కూడా రావని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు టమాట కోత కోసి స్వయంగా విక్రయించుకుంటున్నారు.

రాయచోటి నియోజకవర్గంలో అధికంగా సాగు

జిల్లా వ్యాప్తంగా టమాట రాయచోటి నియోజవర్గంలో ఎక్కువగా సాగవుతుంది. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, సంబేపల్లె, వీరబల్లె, సుండుపల్లె, చిన్నమండెం, పులివెందుల నియోజకవర్గంలోని లింగాల, వేముల, పులివెందుల మండలాల్లో ఎక్కువగా రైతులు సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా 448, 440, 4140, 3140, 810 అనే రకాలను సాగు చేశారు. ప్రస్తుతం తోటలలో దిగుబడులు అందుతున్నాయి. జిల్లాలో 3,500 హెక్టార్లలో టమాట సాగుకు రూ.10.50 కోట్ల మేర పెట్టుబడులు పెట్టారు.

మార్కెట్‌లో అడిగేవారే లేరు



టమాటలను మార్కెట్‌కు తరలించినా అడిగేవారే లేరు. కిలో రూ.2లతో అడుగుతున్నారు. మార్కెట్‌కు టమాటలు అధికంగా వస్తున్నాయి. బయట మార్కెట్‌కు తరలించాలంటే రవాణా ఖర్చులు కూడా రాకపోవడంతో స్థానికంగా ఉన్న మార్కెట్‌కు తరలిస్తున్నాం.

– సదాశివారెడ్డి, టమాట రైతు, వేముల

ఒక్కసారిగా దిగుబడులు రావడంతోనే..



జిల్లా అంతటా ఒకే సారి తోటలలో టమాటలు కోతకు వస్తున్నాయి. ఒక్కసారిగా దిగుబడులు వచ్చి మార్కెట్‌కు తరలించడంతో డిమాండ్ తగ్గి ధరలు పడిపోయాయి. మార్కెట్‌కు సరఫరా తగ్గితేనే ధరలు పుంజుకునే అవకాశం ఉంది.

– రాఘవేంద్రారెడ్డి, హెచ్ఓ, పులివెందుల

బాబు పాలనలో అన్ని వర్గాల వారు అసంతృప్తి



మాట్లాడుతున్న ఆకేపాటి అమర్‌నాథరెడ్డి

రాజంపేట : సీఎం చంద్రబాబు పాలనలో అన్ని వర్గాల పజ్రలు అసంతృప్తితో ఉన్నారని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నా సీఎం పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. స్వగృహంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌కు ప్రజలు పట్టం కట్టనున్నారని, పాదయాత్రకు వస్తున్న స్పందనే ఇందుకు నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో ప్రజా ప్రతినిధుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, కమిటీల పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఒక వర్గం వారికే అందజేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్మభూమి పేరుతో పది రోజుల పాటు అధికారులు ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. విచ్చలవిడిగా అవినీతి జరుగుతోన్నా, మత గురువులను హత్య చేస్తున్నా ఎం స్పందించకపోవడం దారుణమన్నారు. టీడీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చొప్పా ఎల్లారెడ్డి, నాయకులు పోలా శ్రీనివాసులరెడ్డి, కొండూరు శరత్‌కుమార్‌రాజు, పసుపులేటి సుధాకర్, సిద్ధవరం గోపిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఆకేపాటి ఇంటికి చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తుకెళ్లిన సబ్ కాంట్రాక్టర్



ఎత్తిపోతల పథకం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తు కెళ్లిన కాంట్రాక్టర్లు

లింగాల : లింగాల కుడి కాలువ నుంచి వెలిదండ్ల, లింగాల, బోనాల చెరువులకు నీటిని నింపేందుకు ఎత్తిపోతల పథకాలకు అమర్చిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సంబంధిత కాంట్రాక్టర్ ఎత్తు కెళ్లారు. కుడి కాలువ పనులతోపాటు ఎత్తిపోతల పథకం పనులను మైటాస్ కంపెనీ నిర్వహించేది. ఇందుకు సంబంధించిన విద్యుదీకరణ పనులను ఒక ప్రైవేటు కంపెనీకి సబ్ కాంట్రాక్ట్ కింద పనులు అప్పగించారు. అయితే గత ఏడాది మార్చిలో లింగాల కుడి కాలువకు సాగునీరు అందించారు. ఆ సమయంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న సతీష్‌రెడ్డి అధికారులపై ఒత్తిడి పెంచి హుటాహుటిన ఎత్తిపోతల పథకాలకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చారు. అప్పటికప్పుడు నీటిని చెరువులకు నింపేందుకు ట్రైల్ రన్ నిర్వహించి తర్వాత వాటిని పట్టించుకోలేదు. కాగా, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించి సబ్ కాట్రాక్టర్‌కు మైటాస్ కంపెనీ బిల్లులు చెల్లించక పోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లను కంపెనీ ప్రతినిధులు ఎత్తుకెళ్లారు. సీఎం చంద్రబాబు టీడీపీ నాయకులు అనవసర ఆర్భాటపు ప్రకటనలు మాని స్థానికంగా రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని చిత్తశుద్ధితో పరిష్కరించాలని ఈ ప్రాంత రైతాంగం కోరుతోంది.

గండిలో తలనీలాల టెండర్లలో గోల్‌మాల్..!

చక్రాయపేట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండిలో సోమవారం గుట్టుచప్పుడు కాకుండా తలనీలాల టెండర్లు నిర్వహించారు. గతేడాది ఆలయంలో నిర్వహించిన టెండర్లకు రూ.65 లక్షల ఆదాయం వ చ్చింది. ఈ ఏడాది అంతకు మించి అంటే సుమారు రూ.70 లక్షల ఆదాయం తలనీలాల టెండర్ల రూపంలో వస్తుందని దేవస్థాన అధికారులు భావించారు. కానీ, బిడ్డింగ్ వేసే వారు సిండికెట్‌గా మారి రూ.రూ.60.5 లక్షలకు టెండర్‌ను అధికారులు ఓకే చేశారు. ప్రకాషం జిల్లాకు చెందిన జె.రాజు దీన్ని దక్కించుకున్నారు. అయితే ఈ వ్యవహారం అంతా మీడియాకు తెలియజేయకుండా గుట్టుచప్పుడుకాకుండా ముగించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో అధికారులు కూడా పాలుపంచుకున్నట్లుగా సమాచారం. అయితే ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపి టెండర్ నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఈ విషయంపై దేవస్థాన ఈఓ పట్టెం గురుప్రసాద్ మాట్లాడుతూ గతంలో నాలుగు సార్లు టెండర్లకు పిలిచామని, ఎవరూ ముందుకు రాకపోవడంతో బోర్డు మీటింగ్ ఏర్పాటుచేసి నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టర్‌కు తలనీలాలు పోగుచేసుకునేందుకు అనుమతించామన్నారు.

నేతన్నకు రాయితీ ఏదీ..?

కడప కోటిరెడ్డి సర్కిల్ :

చేనేత పరిశ్రమకు సంబంధించి ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఇంటిల్లిపాది కష్టపడి పనిచేసినా కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదు. నష్టాల్లో కూరుకు పోయిన చేనేత కార్మికులను ఆదుకునేందుకు గతంలో ఇస్తున్న రాయితీని రూ. 600 నుంచి రూ. 1000లకు పెంచామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో తమ కష్టాలు గట్టెక్కు తాయని నేతన్నలు సంబరపడ్డారు. ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు రాయితీ ఇవ్వలేదు. రాయితీ కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేదు. నష్టాల ఊబిలో కూరుకుపోయిన చేనేత కార్మికులు చేసిన అప్పులు తీర్చలేక...వేరే పనులు చేయడం చేతగాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- జిల్లాలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది చేనేత రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో 30 వేలకు పైగా చేనే త కుటుంబాలు ఉన్నాయి. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, ఖాజీపేట, మైలవరం, బద్వేలు, మాధవరం, పుల్లంపేట, రాయచోటి, గాలివీడు, సంబేపల్లె, ముద్దనూరు ప్రాంతాల్లో చేనేత కార్మికులు ఉన్నారు.



- అందని పట్టు రాయితీ
- ఏడాది బకాయిలు రూ.5 కోట్లు పైనే
- మగ్గం గిట్టుబాటు కాక నష్టాల ఊబిలో నేతన్న
- ఆదుకోని ప్రభుత్వం

- చేనేతలను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద 2013 ఫిబ్రవరి నుంచి ప్రభుత్వం పట్టు సబ్సిడీ పథకాన్ని అమలు చేస్తోంది. మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి నాలుగు కిలోల పట్టు దారానికి రూ.600 సబ్సిడీ కింద పట్టు పరిశ్రమశాఖ అందజేస్తోంది. ప్రతినెల పట్టు దారం కొనుగోలు చేసి బిల్లును చేనేతశాఖకు అందజేస్తే సబ్సిడీ సొమ్మును వారి బ్యాంకు అకౌంటుకు జమ చేస్తారు. అయితే 2017 జనవరి నుంచి ఆ మొత్తాన్ని రూ.1000కు పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే కొన్ని నెలలు పంపిణీ చేసినా తర్వాత ఆచరణలో విఫలమైంది.

- 2017 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ఇవ్వలేదు. దాదాపు ఐదు కోట్ల రూపాయలకుపైగా సబ్సిడీ అందాల్సి ఉంది. ఫలితంగా పట్టును కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు వాపోతున్నారు.

అకౌంట్లలో జమ చేస్తాం..

ఈ విషయంపై పట్టు పరిశ్రమశాఖ అధికారి రాజశేఖర్‌రెడ్డిని 'సాక్షి' వివరణ కోరగా నెలకు రూ. 65 లక్షలు చొప్పున నిధులు వచ్చాయని, ప్రస్తుతానికి మూడు నెలల మొత్తాన్ని వారి అకౌంట్లలో జమ చేస్తామని చెప్పారు.

రాయితీని స్వాహా చేస్తున్న సొసైటీలు...



చేనేత కార్మికులు సిల్క్ సబ్సిడీని కొన్ని సహకార సంఘాలు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సొసైటీల నుంచి అందాల్సిన సిల్క్ రాయితీలను బోగస్ సంతకాలతో స్వాహా చేశారని కార్మికులు ఆరోపిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకుని లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలి. - గోవిందమ్మ, మాదవవాండ్లపల్లె, సంబేపల్లె మండలం

శుభాకాంక్షల వెల్లువ

కడప సెవెన్‌రోడ్స్ : నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని సోమవారం కలెక్టర్ బాబూరావునాయుడుకు పలువురు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇన్‌ఛార్జి జేసీ నాగేశ్వరరావు, జేసీ–2 శివారెడ్డి, డీఆర్వో బాబయ్య, కడప ఆర్డీఓ దేవేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులుతోపాటు వివిధ శాఖల అధికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

జేసీకి శుభాకాంక్షలు..

ఏపీ జేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ లెక్కల జమాల్‌రెడ్డి, రాష్ట్ర కో చైర్మన్ డీఎస్ కొండయ్య, జిల్లా కో చైర్మన్ సుబ్బారామయ్యలు సోమవారం రెండవ జేసీ శివారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. జేఏసీ నాయకులు వీవీ సుబ్బారెడ్డి, డి.రామాంజనేయరెడ్డి, మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవితాల్లో వెలుగులు నింపాలి

– ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి



అంధుల పాఠశాలలో పిల్లలతో కలిసి కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

కడప ఎడ్యుకేషన్ : నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి కోరారు. నూతన సంవత్సర– 2018 వేడుకలను కడపలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో పిల్లలతో కేకు కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక ప్రణాళికతో ముందుకు సాగి విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యంరాజు, బాలగంగిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఇలియాస్‌బాషా, రఘునాథరెడ్డి, సనావుల్లా, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవుని కడపలో భక్తుల సందడి



సోమవారం దేవుని కడపలో స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

తిరుమలేశుని తొలి గడప దేవునికడపలో నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా కనిపించింది. సోమవారం తెల్లవారుజామున ఐదు గంటల నుంచి భక్తులను దర్శనాలకు అనుమతించారు. అయితే ఉదయం 10.30 గంటల వరకు దర్శనం కోసం వచ్చిన భక్తుల సంఖ్య చాలా తక్కువగా కనిపించింది. ఆ తర్వాత రద్దీ పెరిగింది. కొత్త ఏడాదిలో శుభాలు జరగాలని ప్రజలు దేవుడిని వేడుకున్నారు.

- కడప కల్చరల్

జన్మభూమిలో క్రీడా పోటీలు

కడప కోటిరెడ్డి సర్కిల్:



మాట్లాడుతున్న డీఎస్‌డీఓ ఉమాశంకర్

ఈనెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే 5వ విడత జన్మభూమిలో అన్ని మండలాల్లో క్రీడా పోటీలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎంఎస్ ఉమాశంకర్ తెలిపారు. సోమవారం నగరంలోని డీఎస్ఏ కార్యాలయంలో కోచ్‌లు, అసోసియేషన్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. ఈ పోటీలు ఎంపీడీఓ అధ్యక్షతన జరుగుతాయన్నారు. ఇందులో డెప్యూటీ ఈఓలు, ఎంఈఓలు, తహసీల్దార్లు, ఫిజికల్ డైరెక్టర్లు, సర్పంచులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. 2 నుంచి 5వ తేదీ వరకు గ్రామ స్థాయిలో, 6 నుంచి 10వ తేదీ వరకు మండలస్థాయిలో నిర్వహించాలన్నారు. 11న ఎంపికైన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తారన్నారు. ఈ పోటీలను ఉదయం 6.30 నుంచి 9.00 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 6.00 గంటల వరకు చేపట్టాలన్నారు. ఇందులో మూడు విభాగాలుగా 25 సంవత్సరాలలోపు, 25 నుంచి 50 సంవత్సరాలలోపు, 50 సంవత్సరాలు పైబడిన విభాగాలుగా నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక కోచ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో క్యారమ్స్, వాలీబాల్, స్కిప్పింగ్, కోతి కొమ్మచ్చి, కర్రబిల్లా, బొంగరాలు, చెస్, త్రోబాల్, తొక్కుడుబిల్ల, టెన్నికాయిల్, అథ్లెటిక్స్, ఖోఖో విభాగాలు ఉన్నాయన్నారు.

నేటి నుంచి జన్మభూమి – మా ఊరు

కడప సెవెన్‌రోడ్స్ : ఐదవ విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమం ఈనెల 2 నుంచి 11వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా 2వ తేదిన వివిధ మండలాల్లోని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు ఉదయం 10 గంటల నుంచి జరుగుతాయన్నారు.

రేషన్‌కార్డులకు అర్జీలు చేసుకోవాలి..

జిల్లాలో దారిద్ర్యరేఖకు దిగువ జీవిస్తున్న కుటుంబాలకు రేషన్‌కార్డులు లేకపోతే జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు సమర్పించాలని ఇన్‌ఛార్జి జాయింట్ కలెక్టర్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు లేకపోతే 100 కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేసేందుకు మండల నోడల్ అధికారికి అనుమతి ఇచ్చామన్నారు. పేదలు, చెంచులు, యానాదులు, సంచార జీవనం చేస్తున్న షెడ్యూల్ తెగలకు చెందిన ప్రజలు, ట్రాన్స్‌జెండర్లు తమ పూర్తి వివరాలతో అర్జీలను నోడల్ అధికారికి సమర్పించాలన్నారు. కుటుంబ సభ్యుల గ్రూప్ ఫోటో, ఆధార్ జిరాక్స్ కాపీలు, కరెంటు బిల్లు లేదా ఓటరు గుర్తింపుకార్డులు దరఖాస్తులకు జత పరచాల్సి ఉంటుందన్నారు. తర్వాత అర్హతను బట్టి కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేస్తామన్నారు.

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : ముఖ్యమంత్రి చంద్రబాబు వైఎస్ఆర్ కడప జిల్లా అభివృద్ధి కోసం కృషి చేయాలని రాయలసీమ రైతు సంఘం నాయకులు లింగమూర్తి తెలిపారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలంటూ ఆర్‌సీపీ చేస్తున్న దీక్షలు సోమవారం 179వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో హామీ ఇచ్చిన మేరకు జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పేదలు, అనాథలపైనే క్రీస్తు దృష్టి

కడప కల్చరల్ :

ప్రభువైన ఏసుక్రీస్తు దృష్టి ఎప్పుడూ పేదలు, అనాథల సంక్షేమంపైనే ఉంటుందని సీఎస్ఐ డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ బీడీ ప్రసాదరావు అన్నారు. సోమవారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని కడప నగరంలోని సీఎస్ఐ సెంట్రల్ చర్చి ఆవరణంలో దాదాపు 800 మందికి పైగా నిరుపేదలు, అనాథలకు చర్చి కమిటీ సభ్యులు, ఇతర విశ్వాసులతో కలిసి ఆయన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. తొలుత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూడా దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చర్చి కమిటీ ప్రతినిధులు, విశ్వాసులు, పేదలు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లను అందజేస్తున్న సీఎస్ఐ డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ బీడీ ప్రసాదరావు



కడదాకా నీవెంటే..




ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్‌ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్‌.ప్రశాంత్‌, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్‌ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్‌

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టకతోనే మూగ. వికలాంగ పింఛన్‌ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్‌ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్‌ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్‌

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్‌ జగన్‌ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్‌ వద్ద వైఎస్‌ జగన్‌తో పాటు ప్రజాసంకల్పయాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్‌ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్‌ జగన్‌ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్‌ జగన్‌ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు



'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్‌ జగన్‌ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్‌, జగన్‌ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

నాలుగేళ్ల టీడీపీ పాలన
రోజులు గడుస్తున్నా దరి
దోపిడీ రాజ్యంలో నలిగి
అరాచక ప్రభుత్వం ఇంకె

నేనున్నానంటూ జననేత
బడుగు బలహీన వర్గాల్లో
నవరత్నాలతో వెల్లివిరిసి
రాజన్న రాజ్యం మళ్లీ తె

పేదల జీవితాల్లో వెలుగు
రైతు కష్టానికి ప్రతిఫలం
ప్రతి ఇంటా ఆనంద కాం
ఇదే జనహితుడి సంకల్ప

• సంకల్ప సారథ



ముదివేడు వద్ద పాదయాత్రలో
ఎమ్మెల్యేలు నారాయణస్వామి

ప్రజా సంకల్ప యాత్ర



అంతా అస్తవ్యస్తం
చేరని సంక్షేమం
పోతున్న జనం
న్నాళ్లంటున్న ప్రజానీకం

అడుగేసిన తరుణం
గుండె నిండా ధైర్యం
న ఆనందం
స్తారనే నమ్మకం

లు నింపాలనే ఆశయం
దక్కాలనే ధ్యేయం
తులు నింపాలనే లక్ష్యం
ం.

లు



తో ఎంపీ విజయసాయిరెడ్డి,
, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..



అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిద్దవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిద్దవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి

ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వరా?

- ఏళ్లు గడుస్తున్న రైతులకు దరిచేరని నష్టపరిహారం
- వ్యవసాయ పంటలకు రూ.45.87 కోట్లు
- ఉద్యాన పంటలకు రూ. 10.21 కోట్లు
- 51,736 మంది రైతులు పరిహారం కోసం ఎదురు చూపు

రైతులు కష్టాల్లో ఉన్నారు..వారికి ఎంత వీలైతే అంత సాయమందించడానికి మా ప్రభుత్వం వెనుకాడదని చట్టసభల్లోను, వేదికలపైన ఘనమైన హామీలిచ్చే పాలకులు ఆపదలో ఉన్న రైతులు తోడ్పాటు అందించే విషయంలో ముఖం చాటేస్తున్నారు. రైతు బతుకులపై ఒక పక్క ప్రకృతి గాయం చేస్తే మరోపక్క ప్రభుత్వ హామీలు కూడా వారిని కుదేలు చేస్తున్నాయి. ఆదుకోవాల్సిన వారు కనీసం కనికరం కూడా లేకుండా వ్యవహరిస్తున్నారు. పంటలు నష్టపోయి ఏళ్ల తరబడి రైతన్న నిరీక్షిస్తున్నా పైసా కూడా పరిహారం అందితే ఒట్టని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ఈదురుగాలులకు రాజంపేటలో నేలకొరిగిన అరటి పంట(ఫైల్)

కడప అగ్రికల్చర్ : వ్యవసాయం జూదంలా మారింది. ఇందులో రైతులు గెలుస్తారో...ఓడుతారో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక ఏడాది అనావృష్టి...మరో ఏడాది అతివృష్టి, ఇంకో ఏడాది అతివృష్టి, అనావృష్టి రెండు ఇలా వరుస కడుతుండడంతో రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పొద్దుతిరుగుడు, వరి, పత్తి, కంది, వేరుశనగ, ఆముదం, జొన్న, మొక్కజొన్న, కొర్ర, సజ్జ, బుడ్డశనగ, పెసర, మినుము, నువ్వులు, మామిడి, అరటి, బొప్పాయి, తమలపాకు, చీనీ, నిమ్మ, కూరగాయలు తదితర పంటలు ఒక పక్క ఎండిపోయి, మరోపక్క అధిక వర్షాలకు నేలవాలి కుళ్లిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. 2013 నుంచి ఇప్పటివరకు నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు జిల్లాకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.56.08 కోట్లు రావాల్సి ఉంది. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోంది. ఏటా పంటల పరిస్థితులు ఏలా ఉంటాయో తెలియక రైతులు అల్లాడుతున్నారు. కానీ ఏ సంవత్సరం కూడా నష్టపోయిన రైతుకు సక్రమంగా ఇన్‌పుట్ సబ్సిడీని ప్రభుత్వం ఇచ్చిన దాఖలాలు లేవని రైతుసంఘాలు దుమ్మెత్తి పోస్తున్నాయి.

అంచనాలతో సరి..

ఏటా విపత్తుల వల్ల రైతులు నిండా మునిగిపోతున్నారు. సాయమందిచాలనే మాటను ప్రభుత్వం ఎప్పుడో మరచిపోయిందని రైతుసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పంట నష్ట అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపినా ఉలుకుపలుకు లేదని వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పెదవి విరుస్తున్నారు. ఒకటి రెండు మండలాలే కాదు జిల్లాలో 44 మండలాల్లోని 51వేల మందికిపైగా రైతులు నష్టపరిహారమైన ఇన్‌పుట్ సబ్సిడీ కోసం ఎదురుచూస్తున్నారు.

ఉద్యాన రైతుల పరిస్థితి దారుణం

వర్షాభావం, అధిక వర్షాలు, ఈదురుగాలులతో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో రైతులు నట్టేట మునిగారు. పంటలు బాగా పండుతాయని ఆశలు పెట్టుకుని తోటలను సాగు చేస్తే ప్రకృతి చేసే కన్నెర్రకు రైతు కుమిలిపోతు న్నాడు. పంట పెట్టుబడులకు చేసిన అప్పులు కూడా తీర్చలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. జిల్లాలో 2013లో ఫిబ్రవరి నుంచి 2017 అక్టోబరు వరకు ప్రకృతి విపత్తులతో 4,293.4 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతినగా 9,425 మంది రైతులు రూ.10.21కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేయాలని ఉద్యానశాఖ జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కానీ ఇంత వరకు పైసా కూడా ప్రభుత్వం విదిల్చలేదు. దీనిపై రైతులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు.

అతివృష్టి, అనావృష్టితో దెబ్బతిన్న వ్యవసాయ పంటలు

సంవత్సరం	రైతుల సంఖ్య	దెబ్బతిన్న పంటలు (హెక్టార్లలో)	రావాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ (రూ.లలో)
2015	40815	39660.46	445821880
2017	1496	930.726	12995040.8

అతివృష్టి..అనావృష్టితో దెబ్బతిన్న ఉద్యాన పంటల వివరాలు

సంవత్సరం	రైతుల సంఖ్య	దెబ్బతిన్న పంటలు (హెక్టార్లలో)	రావాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ (రూ.లలో)
2013	2495	1,279.8	296.70
2014	2417	1213.2	262.26
2016	1592	544.1	136.42
2017	2921	1256.3	326.23
మొత్తం	9425	4293.4	1021.61

నీళ్ల డ్రామా..జనం సిద్ధమా!

▶ మొదటిపేజీ తరువాయి

అమలు చేయలేక చేతులెత్తిన సర్కార్ అధినేత బాబు కుప్పం కంటే పులివెందులకు ముందే నీళ్లిచ్చామని గొప్పలు చెప్పుకోవడం కోసం ప్రత్యేకంగా పులివెందుల వేదికగా సభ ఏర్పాటు చేసి ప్రచార స్టంట్ కోసం తాపత్రయపడుతున్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులతోపాటు జిల్లాలోని ప్రధాన సాగునీటి వనరులన్నీ దివంగత సీఎం వైఎస్సార్ హయాంలోనే పూర్తిచేసుకున్నా, చివర్లో మిగిలిన అరకొర పనులు చేసి అంతా తామే చేశామంటూ ప్రచారానికి సిద్ధమయ్యారు. ఏమీ చేయకున్నా ఏదేదో చేసినట్లు చెప్పుకునేందుకు జన్మభూమి సభలను వాడుకోవాలని పక్కా స్కెచ్ వేశారు. గండికోటలో నీళ్ల నిల్వ చేసి సమీప ప్రాంతాల ప్రజలకు ఎక్కిళ్లు వస్తున్నా పట్టించుకోని టీడీపీ నేతలు కేవలం పులివెందుల పేరుతో రాజకీయ డ్రామా నడిపిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా విజయవాడ నుంచి మీడియా ప్రతినిధులను తీసుకొచ్చి సభకు వచ్చిన జనాన్ని చూపించడంతోపాటు ప్రాజెక్టులకు నీళ్లిచ్చిన ఘనత తమదేనని చెప్పుకునేందుకు ఎంతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.

విజయవాడ నుంచి మీడియా ప్రతినిధులు

పులివెందులలో జరిగే సీఎం సభకు సంబంధించి ప్రత్యేకంగా విజయవాడ నుంచి మీడియా ప్రతినిధులను తీసుకొచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. అధినేత బాబు పక్కా స్కెచ్ గీసి నీళ్ల డ్రామాకు తెరలేపారు. నీళ్లు, జనం ఉన్నా మీడియా నుంచి కవరేజ్ లేక పోతే, అంతా వృథా అవుతుందని జిల్లాలోని మీడియా ప్రతినిధులే కాకుండా విజయవాడ నుంచి తీసుకు రానున్నారు. దీన్నిబట్టే అర్థమవుతోంది ప్రచార ఆర్భాటానికి ఎంతటి కసరత్తు జరిగిందో.

జనం కోసం పాట్లు

గండికోట ప్రాజెక్టుకు కృష్ణాజలాలు రావడం మొదలైన నాటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తారని ప్రచారం సాగుతూనే ఉంది. ఆయన వచ్చే వరకు గండికోట ప్రాజెక్టులో నీటిని నిల్వ చేశారు. అక్కడి నుంచి సీబీఆర్‌కు పంపింగ్ చేస్తున్న ప్రాంతాన్ని సీఎం పరిశీలించనున్న నేపథ్యంలో జన సమీకరణపై దృష్టిపెట్టారు. అటు టీడీపీ నేతలతోపాటు ఇటు జిల్లా అధికారులు కూడా జనాలను తీసుకు రావాల్సిందేనని హెచ్చరించడంతో అందరూ అవస్థలు పడుతున్నారు. అందులోనూ జన్మభూమి గ్రామసభ అంటే లోకల్‌గా ఉన్న జనాన్ని తీసుకొస్తే సమస్యలు తెలుస్తాయి. అయితే పులివెందులలో లోకల్‌గా జనం రావాలంటే కష్టమని భావించి చుట్టుపక్కల నియోజకవర్గాల నుంచి కూడా జన సమీకరణ చేసుకుంటున్నారు. టీడీపీ నేతలు జనం కోసం టార్గెట్ పెట్టుకుని అధినేత మెప్పుకోసం అపసోపాలు పడుతున్నారు.

శాఖలకు తప్పని తలనొప్పి

జన్మభూమి ఐదవ విడత కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం పులివెందులలో జరిగే సభకు సీఎం వస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఉపాధి హామీ పథకం పరిధిలో పనిచేసే కూలీలతోపాటు మేట్లు, వ్యవసాయ శాఖ పరిధిలోని రైతులు, డీఆర్‌డీఏ, మెప్మా పరిధిలోని డ్వాక్రా మహిళలు, పట్టాల పేరుతో రెవెన్యూశాఖ పరిధిలోని అనేకమందిని సభకు తీసుకొచ్చేలా అధికారులు ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. అలాగే వారిని తరలించేందుకు కూడా పలు నియోజకవర్గాల్లో ప్రైవేటు స్కూళ్ల బస్సుల కోసం యాజమాన్యాలపై ఒత్తిడి ప్రారంభించారు. అలాగే ఇతర వాహనాలను కూడా నయనోభయానో చెప్పి తీసుకొచ్చేందుకు అగచాట్లు పడుతున్నారు. పులివెందులలో సభ కాబట్టి జనం పలుచబడతారని పెద్దఎత్తున టీడీపీ నేతలతోపాటు అధికారులకు ఖచ్చితంగా జనాన్ని సమీకరించే బాధ్యత ఉంచినట్లు తెలుస్తోంది.

తెగుళ్ల నివారణకు ట్రైకోడెర్మావిరిడి

కడప అగ్రికల్చర్ :

రైతులు పంటలు పండించటంలో ఎంతో గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ నాణ్యమైన దిగుబడులు పొందలేక సరైన ధరలు రాక ఎన్నో నష్టాలకు గురవుతున్నారు. పంటలు సాగు చేయడం ఒక ఎత్తయితే వాటిని వివిధ రకాల తెగుళ్లు, పురుగుల నుంచి రక్షించుకోవడం మరో ఎత్తు. సేద్యంలో సస్యరక్షణ చాలా కీలకం. రసాయనిక పురుగు మందులు వాడినా సరైన ఫలితాలు రాక పెట్టుబడులు, ఖర్చులు అధికమై నష్టపోతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు తగ్గించుకోవడమే సరైన మార్గం. ఇప్పుడు పంటలను పండించుకోవడానికి అనేక రకాల సులభమైన పద్ధతులు ఉన్నాయి. ఆ కోవకు చెందిన వివిధ రకాల పంటలను ఆశించే తెగుళ్లకు విరుగుడు మందు ట్రైకోడెర్మావిరిడి అందుబాటులో ఉంటోంది. రైతులు పండించే వివిధ పంటలకు వేరుకుళ్లు, మాగుడు, ఎండు, పల్లాకు తెగులు, కీటకాలు ఆశించి అధిక నష్టాన్ని కలుగజేస్తుంటాయి. వీటి నివారణకు రసాయనిక మందులు వాడటం వల్ల పర్యావరణ కాలుష్యం, అధిక ఖర్చులు పెరుగుతాయి. జీవనియంత్రణ పద్ధతిలో తెగుళ్లను సమర్ధవంతగా అరికట్టడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడానికి ట్రైకోడెర్మా విరిడి సిఫార్సు చేస్తున్నామని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గుర్రం రంజిత చెబుతున్నారు. ఊటుకూరులోని జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయ శిక్షణ కేంద్రం ఆవరణలో జీవనియంత్రణ ప్రయోగశాల (బీసీఎల్) ఉంది. ఇక్కడి ప్రయోగశాలలో ట్రైకోడెర్మావిరిడిని తయారు చేస్తారు. ఈ ట్రైకోడెర్మా విరిడి పొలంబడి, చంద్రన్నరైతు క్షేత్రం, నూనెగింజల అభివృద్ధి పథకం, ఆహార భద్రత పథకం, గ్రామీణ విత్తనోత్పత్తి తదితర పథకాలకు ఆయా మండలాల్లో 100,75, 50 శాతం రాయితీపై వ్యవసాయశాఖ అందజేస్తోంది. కిలో రూ.100 పూర్తి ధర కాగా, రైతులు రూ. 25 చెల్లిస్తే సరిపోతుంది. సాధారణంగా కొనుగోలు చేసే వారికి కిలో రూ. 100ల లెక్కన అందజేస్తారు. ల్యాబ్‌లో రబీ సీజన్ మొత్తానికి సరిపడా ట్రైకోడెర్మావిరిడి ఉత్పత్తి చేసి నిల్వ చేశారు. వ్యవసాయ పథకాల రైతులకేకాక ఇతర రైతులకు కూడా ఈ విరిడిని అందించడానికి ప్రస్తుతం పరిశోధనా ల్యాబ్‌లో విరిడి అందుబాటులో ఉంది.



విరిడిని అభివృద్ధి చేసే మిశ్రమాన్ని తయారు చేసే విధానాన్ని రైతులకు చూపుతున్న కేవీకే శాస్త్రవేత్త గుర్రం రంజిత



మిషన్ నుంచి తీయగా తయారైన మిత్రశిలీంద్రాల విరిడి

ట్రైకోడెర్మావిరిడి ఉపయోగాలు...:

- విత్తనం నుంచి కాని నేల నుంచి కాని సోకే తెగుళ్లను సమర్ధవంతంగా అరికట్టి, రోగ నిరోధక శక్తినిస్తుంది.
- ఇది బూజు జాతికి చెందిన సంబంధించిన మిత్ర శిలీంధ్రం, మాగుడు తెగులు,ఎండుతెగుళ్ల అరికడుతుంది.
- ట్రైకోడెర్మావిరిడి అనే మిత్ర శిలీంద్ర సెల్యులేను,కైటికేను ఎంజైములు ఉత్పత్తి చేసి పంటలపై తెగుళ్ల కలుగజేసే శిలీంద్రాలను నాశనం చేస్తుంది.
- ట్రైకోడెర్మావిరిడి పంటలకు మేలు చేయి ఒక శిలీంద్రం. ఇది మొక్కలకు నష్టం కల్గించు శిలీంద్రాన్ని పూర్తిగా అరికడుతుంది. మొక్కల పెరుగుదలకు దోహదపడుతుంది. నులిపురుగుల బెడదను కూడా నివారిస్తుంది. నాణ్యమైన దిగుబడులు పెంచుటలో ఉపయోగపడుతుంది.

ఉపయోగించు విధానం.. విత్తనశుద్ధి...

- ట్రైకోడెర్మావిరిడి ఏ పంటకైనను విత్తనశుద్ధికి వాడటం చాలా అవసరం. విత్తనశుద్ధికి వాడినప్పుడు ఇది పెరిగి విత్తనంపై ఒక కవచంగా ఏర్పడి ఆశించు శిలీంద్రాలను పూర్తిగా నాశనం చేస్తుంది.
- ఒక కిలో విత్తనమునకు 10 గ్రాముల విరిడి పొడిని కలిపి విత్తాలి.
- ఒక కిలో విత్తనానికి 8 నుంచి 10 గ్రాముల పొడి మందు సరిపోతుంది. లేదా పొడిమందును 10 మిల్లీ లీటర్ల నీటితో విత్తనశుద్ధి చేయాలి.
- ఎకరాకు 2 కిలోలు చివరి దుక్కిలో వేయాలి. ట్రైకోడెర్మా విరిడి 1 కిలో, వేప పిండి 10 కిలోలు, బాగా కుళ్లిన పశువుల ఎరువు 90 కిలోలు కలిపి మిశ్రమాన్ని తయారు చేసుకుని నీడలో ఉంచాలి. ఆ మిశ్రమంపై నీటిని చిలకరిస్తూ ఉండాలి. వారం రోజులు నీడలో ఉంచి తరువాత వేయాలి. పశువుల ఎరువుల లభ్యం కాని సమయంలో సన్నని ఇసుకతో కలిపి వాడవచ్చు.
- పంటకు అక్కడక్కడ మొక్కలకు వేరుకుళ్లు, ఎండుతెగులు ఆశిస్తే 50 గ్రాముల పొడిమందును 10 లీటర్ల నీటితో కలిపి ఒక సెంటు భూమిని తడపటానికి సరిపోతుంది.

ఏ పంటకు ఎంత మోతాదులో వేయాలి...

- వేరుశనగ, పత్తి, వరి, గోధుమ, పొద్దుతిరుగుడు, టమాటా, వంకాయ, బెండ, ఉల్లి, మిరప, దోస మొదలైన పంటలకు ఒక కిలో విత్తనానికి 4–10 గ్రాముల విరిడి సరిపోతుంది. దుక్కిలో అయితే ఎకరాకు రెండుకిలోలు వేయాలి.
- పసుపు, అల్లం, చెరకు, కూరగాయ పంటలకు ఎకరాకు విత్తన శుద్ధికి 500 గ్రాముల విరిడి, దుక్కిలో అయితే 2–3 కిలోల వేయాలి.
- అరటి పంటలో మొక్క నాటేటప్పుడు 2–3 గ్రాములు మొక్క మొదళ్ల దగ్గర వేయాలి.
- నిమ్మ, నారింజ పంటలకు మొక్కలు నాటేటప్పుడు 10 గ్రాములు, 6 నెలలకు ఒకసారి 20–30 గ్రాములు మొక్క మొదళ్ల వద్ద కొంచెం మట్టి తీసి విరిడి వేసి మట్టి కప్పాలి.
- తయారు చేసిన ట్రైకోడెర్మావిరిడిని 6 నెలల కంటే ఎక్కువగా నిలువ చేయకూడదు.
- చల్లని ప్రదేశంలో నిల్వ చేయాలి.
- పంటలకు ఇతర రసాయనిక మందులు వేయడానికి వారం రోజుల ముందుగా కాని తర్వాత గానీ ట్రైకోడెర్మావిరిడిని ఉపయోగించాలి.

కొనసాగుతున్న చేనేతల రిలే నిరాహార దీక్ష

ప్రొద్దుటూరు టౌన్ :

రాష్ట్రమంతా నూతన సంవత్సర వేడుకలు చేసుకుంటుంటే ప్రొద్దుటూరులో చేనేతలు కడుపులు మాడ్చుకుని ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఐదు రోజులుగా ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట చేనేతలు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డితో కలసి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నవంబర్ నెలలో ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లను టీడీపీకి చెందిన నంద్యాల వరదరాజులరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి ఇవ్వొద్దని ఉన్నతాధికారులపై ఒత్తిడి తేవడంతో మూడు నెలలైనా పింఛన్ ఇవ్వలేదు. జనవరి ఐదో తేదీలోపు పింఛన్ ఇవ్వకపోతే 77 మంది చేనేతలకు ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్ రద్దయ్యే అవకాశం ఉండటంతో చేనేతలు ఆందోళన చెందుతున్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు చేనేత పింఛన్ లబ్ధిదారులు పి.పెద్దచౌడయ్య, లక్ష్మీపతి, కంభం పాములేటి, లక్ష్మణస్వామి, కె.రామాంజనేయులు, కె.ఈశ్వరయ్య, వి.శ్రీనివాసులు, ఎన్.మునిస్వామి, పి.వెంకటేశ్వర్లు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. వీరికి సాయంత్రం 5 గంటలకు పద్మశాలీయ అభ్యుదయ సంఘం గౌరవాధ్యక్షుడు జింకా సుబ్రమణ్యం, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంగనూరు మురళీధర్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా చేనేతలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పదేళ్ల నుంచి ఏ పదవీ లేని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఒక్క ఫోన్ చేసి పింఛన్లు ఇవ్వొద్దని హుకుం జారీ చేస్తే ఆయన మాట వింటారా కలెక్టర్ గారూ అని అన్నారు.

మాకు మంజూరైన పింఛన్లను ఇప్పించండి, లేదంటే రిలే నిరాహార దీక్ష ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్, బడిమెల చిన్నరాజా, పి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



చేనేతల రిలే నిరాహార దీక్షను విరమింపజేస్తున్న పద్మశాలీయ అభ్యుదయ సంఘం గౌరవాధ్యక్షుడు జింకా సుబ్రమణ్యం

చలించిన ఎమ్మెల్యే

ఒక్కొక్కరికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్

కడప అర్బన్ : నూతన సంవత్సరం సందర్భంగా కమలాపురం నియోజకవర్గ పరిధిలో పెండ్లిమర్రి మండలం ఇందిరానగర్ వద్ద సోమవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. వారి మృతదేహాలు రిమ్స్‌లో ఉండగా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి విషయం తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. వెంటనే సోమవారం రిమ్స్ మార్చురీ వద్దకు చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఆ సమయంలో మృతుడు భాస్కర్ తల్లిదండ్రులు, బంధువులు ఆయనను పట్టుకుని బోరున విలపించారు. అఖిల, అంజన్‌కుమార్ అనే ఇరువురు పిల్లలు అనాథలై పోయారని భార్య రాజేశ్వరి పరిస్థితి ఏమిటని విలపించారు. చలించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఇప్పటికే జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు దృష్టికి సంఘటన గురించి తీసుకెళ్లామన్నారు. ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 1న తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటన దురదృష్టకరమైందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ సమన్వయకర్త దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, పెండ్లిమర్రి మాజీ మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, రామాంజనేయరెడ్డి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే ఎదుట విలపిస్తున్న బాధితులు

అలివి వలలతో చేపలు పడితే కేసులు

- 14మందిపై బైండోవర్
- 12 వలలు, 2 పడవలు, 3 బస్తాల ఎండు చేపలు స్వాధీనం
- మత్స్యశాఖ డిప్యూటీ డైరక్టర్ ఆవుల చంద్రశేఖరరెడ్డి



దాడుల్లో స్వాధీనం చేసుకున్న అలివి వలలతో డీడీ చంద్రశేఖరరెడ్డి, మత్స్యశాఖ అధికారులు

కడప అగ్రికల్చర్: జిల్లాలోని సోమశిల వెనుక జలాల్లో నిషేధిత అలివి వలలతో అక్రమ చేపల వేట చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తామని మత్స్యశాఖ డిప్యూటీ డైరక్టర్ ఆవుల చంద్రశేఖర రెడ్డి హెచ్చరించారు. సోమవారం కడప నగరంలోని దేవుని కడప సమీపంలోని ఆ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీడీ మాట్లాడుతూ సోమశిల వెనుకజలాల పరిధిలోని గోపవరం, అట్లూరు, ఒంటిమిట్ట, నందలూరు ప్రాంతాల్లో నిషేధిత అలివి వలలతో అక్రమ చేపల వేటను కొందరు లైసెన్స్‌లేని వారు పడుతున్నారని తెలిపారు. ఆయా ప్రాంతాలపై వైఎస్సార్, నెల్లూరు జిల్లాల అధికారుల కలిసికట్టుగా దాడులు చేపట్టామన్నారు. 25 మిల్లీ మీటర్ల సైజుకన్నా తక్కువగా ఉన్న వలలతో(అలివి) చేపలు పట్టడాన్ని నిషేధించామన్నారు. అయినప్పటికీ కొందరు జాలర్లు కాకినాడ, తుని, వైజాగ్ నుంచి వచ్చి అక్రమంగా చేపలను వేటాడుతున్నట్లు కనుగొన్నామన్నారు. ఇటీవల వరుస దాడులు చేపట్టగా 12 వలలను, 2 బోట్లను, 3 బస్తాల ఎండు చేపలను స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే 14 మందిని పట్టుకుని బైండోవర్ కేసులను నమోదు చేయించామన్నారు. సోమశిల వెనుక జలాల్లోకి చేపల వేటకు వెళ్లే వారిలో లైసెన్స్ పొందిన మత్స్యకారులు ఉన్నారని, మరికొందరు అక్రమంగా లైసెన్స్ కార్డులు తయారు చేయించుకుని వేటకు వెలుతున్నట్లు గుర్తించామన్నారు. మత్స్యశాఖ జీవో నంబరు 186 ప్రకారం ప్రభుత్వ ఆస్తుల దొంగతనం కింద అరెస్టులు చేయడానికి అవకాశం ఉందన్నారు. ఆయా మండలాల్లోని సమీప గ్రామాల్లో ఎవరైనా అలివి వలలతో కనిపిస్తే మత్స్యశాఖ అధికారులకు ఫోన్ చేస్తే దాడులు చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిత్యం అక్రమ చేపల వేటపై దాడులు చేయడానికి టాస్క్‌ఫోర్సు కమిటీని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కొత్తగా మత్స్యకారులుగా ఉంటూ లైసెన్స్ పొందిన వారికి గుర్తింపుకార్డులు ఇవ్వనున్నామన్నారు. ఆ కార్డులు ఉన్నవారే చేపల వేటకు జలాశయాల్లోకి వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. అన్ని మార్గాలను దిగ్బంధనం చేయడానికి ప్రణాళికలు తయారు చేసి అమలు చేస్తామన్నారు.

ఘర్షణ-కేసు నమోదు

కమలాపురం: మండల పరిధిలోని ఈడిగపల్లెలో సోమవారం ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణకు పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఈడిగపల్లెకు చెందిన రవి, అతని భార్య మాణిక్యమ్మ తమ పొలానికి నీరు కడుతుండగా అదే దారిలో పంగా కృష్ణయ్య బైక్‌పై వెళ్లాడు. బైక్ పైపుపై నుంచి వెళ్లడంతో పైపు పగిలింది. దీంతో రవి, కృష్ణయ్యలు ఘర్షణకు దిగారు. ఈ సంఘటనలో రవి,కృష్ణయ్యను కొట్టాడు. అలాగే కృష్ణయ్య, రవి భార్య మాణిక్యమ్మను కొట్టాడు. రవి ఫిర్యాదు మేరకు కృష్ణయ్యపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. అలాగే కృష్ణయ్య ఫిర్యాదు మేరకు రవిపై 307, 324 సెక్షన్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి



ఆర్‌జేడీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఈఓ శైలజ

కడప ఎడ్యుకేషన్‌: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం డీఈఓ శైలజ ఆర్‌జేడీ బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టిని సారించాలని డీఈఓకు సూచించారు. ఇప్పటి నుంచే ఒక ప్రణాళికతో ముందుకు సాగాలని చెప్పారు.

కడప ఎడ్యుకేషన్‌: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు ఆర్‌జేడీ బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డి, డీఈఓ పోన్నతోట శైలజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌జేడీ, డీఈఓలను కలిసిన వారిలో పీఎస్‌టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లెక్కల జమాల్‌రెడ్డి, పీవీ సుబ్బారెడ్డి, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యంరాజు, ఏపీటీఎఫ్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాసుంద ర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గురయ్య, ఆపస్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామోహ్మన్‌రెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మిట్టాక్రి ష్ణయ్య, యూటీఎఫ్‌ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు శివార్జున, సీఆర్‌పీ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌, అపూస్మ జిల్లా సంఘ నాయకులు రామచంద్రారెడ్డి, బాలగంగయ్య, ట్రూస్మా నాయకులు లెక్కల జోగిరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

కడప అర్బన్‌ : కడప నగర శివార్లలోని రిమ్స్‌లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. రిమ్స్‌ అధికారులు, సిబ్బంది కేకును కట్‌చేసి పంచిపెట్టి ఆనందంగా గడిపారు.

ఎండీహెచ్‌ షోరూంలో

కడప నగరంలోని ఎండీహెచ్‌ షోరూంలో నవీద్‌ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కడప ఫైర్‌ స్టేషన్‌లో అధికారి నాగరాజు నాయక్‌, లీడింగ్‌ ఫైర్‌మెన్‌ సుబ్బయ్యల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.

కందుల బ్రదర్స్‌కు..



కందుల బ్రదర్స్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అమీర్‌బాబు

కడప ఎడ్యుకేషన్‌: మాజీ ఎమ్మెల్సీ కందుల శివానందరెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త కందుల రాజమోహన్‌రెడ్డిలకు టీడీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అమీర్‌బాబు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమీర్‌బాబు మాట్లాడుతూ తన మిత్రులైన కందుల బ్రదర్స్‌ను కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

కడప సినిమాలు

రవి : హలో	తాహర్‌ : సప్తగిరి ఎల్‌ ఎల్‌బీ
ప్రతాప్‌ : 2 కంట్రీస్‌	అమీర్‌ : టైగర్‌ జిందా హై
రాజా (రహత్‌) : ప్రాడెక్ట్‌	రమేష్‌ : ఎంసీఏ..మిడిల్‌ క్లాస్‌ అబ్బాయి
మురళి : ఒక్కక్షణం	
సుధ : ఆక్సిజన్‌	

కలెక్టరేట్‌లో..



సన్‌రైజ్‌ హాస్పిటల్‌లో కేక్‌ కట్‌ చేస్తున్న ఎమ్మెల్యే రవిరెడ్డి



జిల్లా జడ్జికి శుభాకాంక్షలు తెలుపుతున్న శివశంకర్‌రెడ్డి



అంతా మంచి జరగాలి

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కడప కార్పొరేషన్‌:

కడప నగరంలో 2018 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.కడప శాసనసభ్యులు ఎస్‌బి అంజద్‌బాషా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్‌ కట్‌ చేసి అందరికీ పంచిపెట్టారు. పలువురు నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నగర అధ్యక్షుడు పులి సునీల్‌కుమార్‌, మాజీ నగర అధ్యక్షుడు బి. నిత్యానందరెడ్డి, కరిముల్లా, షఫీ, ఆయుబ్‌ఖాన్‌, జఫ్రుల్లా తదితరులు పాల్గొన్నారు.

సన్‌రైజ్‌ హాస్పిటల్‌లో....

నాగరాజుపేటలోని సన్‌రైజ్‌ హాస్పిటల్‌లో నిర్వహించిన కొత్త సంవత్సర వేడుకల్లో కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి కేక్‌ కట్‌ అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన్‌రైజ్‌ హాస్పిటల్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ విజయ్‌భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్‌ డాక్టర్‌ రమ్యతారెడ్డి, డాక్టర్‌ ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్‌ కట్‌ చేస్తున్న అంజద్‌బాషా

నూతన సంవత్సరం సందర్భంగా కమలాపురం, కడప ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, అంజద్‌బాషా, మేయర్‌ కె. సురేష్‌బాబులకు కడప నగరపాలక సంస్థకు చెందిన కార్పొరేటర్లు గజమాలలు వేసి సత్కరించారు.కార్పొరేటర్లు పాకా సురేష్‌, చైతన్య, షంషీర్‌, అక్కాయపల్లె యూత్‌ నాయకులు పాల్గొన్నారు.

కడప నగరపాలక సంస్థ మేయర్‌ కె. సురేష్‌బాబుకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్‌ కమిషనర్‌ నిరంజన్‌రెడ్డి, ఎంఈ చెన్నకేశవరెడ్డి, డీఈఈలు శ్రీనివాసులురెడ్డి, జేవీ రమణ, డాక్టర్‌ వినోద్‌కుమార్‌, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు సానపు రెడ్డి, శివకోటిరెడ్డి, బాబు, మల్లికార్జున, రామలక్ష్మణ్‌రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా జడ్జి గోకవరపు శ్రీనివాస్‌కు ఫ్యామిలీ కోర్టు అడిషనల్‌ పబ్లిక్‌ ప్రాసిక్యూటర్‌ జి. శివశంకర్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో మత సామరస్యం వర్ధిల్లాలని, అందరికీ శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు.

కడప కార్పొరేషన్‌: నూతన సంవత్సరం సందర్భంగామేయర్‌ కె. సురేష్‌బాబుకు ఎన్‌ఆర్‌ఐ ట్రస్టు ఛైర్మెన్‌ తోటక్రిష్ణ, చిరు, పవన్‌, చరణ్‌, అల్లుఅర్జున్‌ ఫ్యాన్స్‌ అసోషియేషన్‌ అధ్యక్షుడు తాజ్‌ షరీఫ్‌లు పుష్పమాలలు వేసి అభినందనలు తెలిపారు.

ప్రజా సంకల్పయాత్ర విజయవంతం కావాలని...

ప్రతిపక్షనేత వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర విజయవంతం కావాలని కోరుతూ శంకరాపురంలోని పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంవీ క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, శ్రీనివాసులు, గోపాల్‌ పాల్గొన్నారు.

బెటాలియన్‌ కమాండెంట్‌కు అభినందన

నూతన సంవత్సరం సందర్భంగా 11వ బెటాలియన్‌ కమాండెంట్‌ రాజా కిషోర్‌ బాబుకు జనవికాస్‌ సేవా సమితి అధ్యక్షుడు ఎస్‌ఎండీ తాహీర్‌ అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డికి, కడప ఎమ్మెల్యే అంజద్‌బాషాకు, డీఎస్పీ మసూం బాషాకు శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టరేట్‌లో ...

సాక్షి, కడప : జిల్లాలోని కడప కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులు 2018 నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. జాయింట్‌ కలెక్టర్‌–2 శివారెడ్డి, ఇన్‌చార్జి జాయింట్‌ కలెక్టర్‌, స్పెషల్‌ కలెక్టర్‌ నాగేశ్వరరావు, డీఆర్వో బాబయ్య, కలెక్టరేట్‌ ఏఓ శ్రీనివాసులు కేక్‌ కట్‌ చేశారు. పలువురు అధికారులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

డీఎస్పీ కార్యాలయంలో ...

కడప అర్బన్‌ : నూతన సంవత్సరం –2018 వేడుకలను సోమవారం కడప డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. కడప డీఎస్పీ షేక్‌ మాసుం బాష అధ్యర్యంలో కేకును కట్‌చేసి, అందరికి పంచిపెట్టారు. కడప అర్బన్‌ సీఐ దారెడ్డి భాస్కర్‌రెడ్డి, ఒన్‌టౌన్‌ సీఐ టివి సత్యనారాయణ, చిన్నచౌక్‌ సీఐ రామకృష్ణ, రిమ్స్‌ సీఐ పురుషోత్తంరాజు, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



సీపీఐ కార్యాలయంలో...

కడప వైఎస్‌ఆర్‌ సర్కిల్‌ : నగరంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్‌ నాయకులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ సి. రాయచంద్రయ్యకు డీసీసీ అధ్యక్షుడు నజీర్‌ అహ్మద్‌ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్‌ నాయకులు చంద్రశేఖర్‌ రెడ్డి, చార్లెస్‌, విజయ్‌ భాస్కర్‌, అబ్దుల్‌ రౌఫ్‌ తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్‌ నాయకులు

సీపీఐ ఆధ్వర్యంలో : సీపీఐ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య కేట్‌ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. నాయకులు వెంకటశివ, గంగాసురేష్‌, అంకుశం, చంద్ర, కెసి బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.



కేక్‌ కట్‌ చేస్తున్న షేక్‌ మాసుంబాష, పోలీసు అధికారులు

పేదల కాలనీలో 'నూతన' వేడుకలు

కడప కల్చరల్‌: నగర పరిధిలోని బుడగజంగాల కాలనీలోని న్యూ నేటివ్‌ కృపా ప్రార్థన మందిరంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. పాస్టర్‌ పి.మహేష్‌, సిస్టర్‌ శాంతమ్మల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కొత్త ఏడాది అంతా మంచే జరగాలని కోరారు.స్థానిక ప్రముఖులు కె.శివరామకృష్ణారెడ్డి, బుడగజంగాల రాష్ట్ర నాయకులు చంద్రయ్య, నరసమ్మ దంపతులు ఈ సందర్భంగా చర్చికి వచ్చిన విశ్వాసులకు అన్నదానం చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు శ్రీరాములు, రవితేజ, సాల్మన్‌, యాకోబు, అశోక్‌, రాజేశ్వరి, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah

School Assistant, ZPHS, Kammakandriga, Chittoor.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.
a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malpighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex etc., are the examples of secondary metabolites.

10th Class Special

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:

Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes


5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.

Haemodialysis



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) Which parts of the plants are used as alkaloids?
A. Bark, leaves, flowers, seeds, stem etc.
ii) What are the alkaloids which are used to control the diseases that occur in plants?
A. Nicotine and Pyrethroids.
iii) Name the parts of the plant from which we get alkaloids used as sedative
A. Fruits and flowers
iv) Name the alkaloid which is used to prevent malaria.
A. Quinine

‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు..’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ తెలుగు ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ‘స్వాతంత్ర్యపు జెండా’ గేయ రచయిత ఎవరు?
1) వేదుల సత్యనారాయణ శాస్త్రి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి
3) శంకరంబాడి సుందరాచార్య
4) గరిమెళ్ల సత్యనారాయణ

2. కింది వాటిలో దేవులపల్లి కృష్ణశాస్త్రి రచన కానిది ఏది?
1) కృష్ణపక్షం 2) ఊర్వశి
3) ప్రవాసం 4) రుద్రవీణ

3. ‘జారిన గుండె’ పాఠ్యభాగ రచయిత?
1) మధురాంతకం నరేంద్ర
2) మధురాంతకం రాజారాం
3) శాంతి నారాయణ
4) మధురాంతకం మహేంద్ర

4. ‘జారిన గుండె’ పాఠ్యభాగం ఏ జిల్లా మాండలికంలో ఉంది?
1) నెల్లూరు 2) కడప
3) చిత్తూరు 4) గుంటూరు

5. సుమతి శతకకర్త ఎవరు?
1) సోమన 2) బద్దెన
3) మారన 4) మంచెన

6. సుమతి శతక పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) చంపకమాల 4) కందం

7. ‘ఒరులేయవి యొనరించిన నరవర! యప్రియము తనమనంబునకగు తా నొరులకు నవిసేయకునికి పరాయణము పరమధర్మ పథంబులకెల్లన్’ ఈ నీతిపద్యం రచయిత ఎవరు?
1) బద్దెన 2) తిక్కన
3) వేమన 4) ఎర్రన

8. ‘మ్రోగిన గంటలు’ పాఠ్యభాగ రచయిత?
1) గురజాడ 2) కృష్ణశాస్త్రి
3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ

9. కరుణశ్రీ అసలు పేరు?
1) జంధ్యాల శంకరశాస్త్రి
2) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
3) జంధ్యాల రామశాస్త్రి
4) జంధ్యాల పాపయ్యశాస్త్రి

10. ఆరుద్ర అసలు పేరు?
1) భాగవతుల శంకరశాస్త్రి
2) భాగవతుల సదానంద శాస్త్రి
3) భాగవతుల సదాశివశంకర శాస్త్రి
4) భాగవతుల పూర్ణానంద శాస్త్రి

11. ఆరుద్ర రచించిన త్వమేవాహం, కూనలమ్మ పదాలు వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, గేయకావ్యం
2) గేయకావ్యం, పద కవిత్వం
3) గేయకావ్యం, వచన కవిత
4) వచన కావ్యం, పద్య కవిత

12. ఆరుద్రకు ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదానం చేసిన బిరుదు?
1) డాక్టరేట్ 2) డి. లిట్.
3) కళాప్రపూర్ణ 4) సర్వ కళావిశారద

13. ‘కుసుమోపదేశం’ పాఠ్యభాగ రచయిత?
1) దాశరథి కృష్ణమాచార్యులు
2) వానమామలై వరదాచార్యులు
3) కాళోజీ నారాయణ రావు
4) కరుణశ్రీ

14. కింది వాటిలో వానమామలై వరదాచార్యుల బిరుదు ఏది?
1) అభినవ పోతన 2) అభినవ కాళిదాసు
3) మధురకవి 4) పైవన్నీ

15. వానమామలై వరదాచార్యుల రచనలు ‘పోతన చరిత్రం’ ‘రైతుబిడ్డ’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, బుర్రకథ
2) గేయకావ్యం, పద్యకావ్యం
3) వచన కావ్యం, బుర్రకథ
4) పద్యకావ్యం, హరికథ

16. ‘గువ్వల చెన్న శతకం’ పద్యాలు ఏ ఛందస్సుల్లో ఉన్నాయి?
1) తేటగీతి 2) ఆటవెలది
3) ఉత్పలమాల 4) కందం

17. ‘సుభాషిత రత్నావళి’ శతక రచయిత?
1) ఎలకూచి బాలసరస్వతి
2) ఏనుగు లక్ష్మణకవి 3) చిన్నయసూరి
4) వీరేశలింగం పంతులు

18. ‘కలిమిగల లోభికన్నను విలసితముగ పేద మేలు వితరణి యైనన్..’ అనే పద్యపాదాలు ఏ శతకం లోనివి?
1) వేమన 2) సుమతి
3) గువ్వల చెన్న శతకం
4) కుమారి శతకం

19. జాషువా రచించిన ‘శిల్పి’ పాఠ్యభాగం ఖండకావ్యంలోని ఏ భాగం నుంచి గ్రహించారు?
1) రెండో భాగం 2) మూడో భాగం
3) ఐదో భాగం 4) మొదటి భాగం

20. ‘అతిథి మర్యాద’ పాఠ్యభాగ రచయిత?
1) కరుణశ్రీ 2) ఉష శ్రీ
3) స్మితశ్రీ 4) హితశ్రీ

21. ఉషశ్రీ పూర్తిపేరు?
1) చామర్తి కనకయ్య
2) పురాణపండ మల్లయ్యశాస్త్రి
3) పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు
4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ

22. నరసింహ శతకకర్త ఎవరు?
1) మారద వెంకయ్య
2) శేషప్ప కవి
3) గోగులపాటి కూర్మనాథ కవి
4) ఉత్పల సత్యనారాయణాచార్యులు

23. నరసింహ శతకంలో పద్యాలు ఏ ఛందస్సు లో ఉన్నాయి?
1) ఉత్పలమాల 2) చంపకమాల
3) సీసం 4) కందం

24. ‘పత్రికోకటియున్న పదివేల సైన్యమూ పత్రికొక్కటున్న మిత్రకోటి..’ అని చెప్పిన శతకకర్త?
1) వేమన 2) బద్దెన
3) నార్ల వెంకటేశ్వరరావు
4) గువ్వల చెన్నడు

25. సభారంజన శతకకర్త ఎవరు?
1) నార్ల వెంకటేశ్వరరావు
2) ఏలూరుపాటి అనంతరామయ్య
3) పక్కి వెంకట నరసయ్య
4) గుండవరపు లక్ష్మీనారాయణ

26. ‘సభారంజక శతకం’ ఏ ఛందస్సులో ఉంది?
1) తేటగీతి 2) కందం
3) ఆటవెలది 4) చంపకమాల

27. ‘మిత్ర సాహస్రి’ శతక కర్త?
1) మారద వెంకయ్య
2) కంచర్ల గోపన్న
3) నార్ల వెంకటేశ్వరరావు
4) కొండూరి వీర రాఘవాచార్యులు

28. ‘మిత్ర సాహస్రి’ శతకం ఏ ఛందస్సులో ఉంది?
1) కందం 2) ఉత్పలమాల
3) ఆటవెలది 4) సీసం

29. ‘చదువు జీర్ణమైన స్వాంతంబు పండును తిండి జీర్ణమైన నిండు బలము..’ ఈ పాదాలు ఏ శతకం లోనివి?
1) భాస్కర శతకం 2) వెంకటేశ శతకం
3) సభారంజన శతకం
4) మిత్ర సాహస్రి శతకం

30. నండూరి సుబ్బారావు రచించిన ‘హద్దులు– హద్దులు’ పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
1) కథానిక 2) నాటిక
3) నాటకం 4) గల్పిక

31. శ్రీశ్రీ ‘ప్రతిజ్ఞ’ ఖండికను ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) ఖడ్గసృష్టి 2) మరో ప్రస్థానం
3) మహా ప్రస్థానం 4) సిప్రాలి

32. మార్క్సిస్టు దృక్పథ ఆధారంగా శ్రీశ్రీ రచించిన గేయం ఏది?
1) జయభేరి 2) ప్రతిజ్ఞ
3) నవ కవిత 4) దేశ చరిత్రలు

33. ‘మానవుడే నా సంగీతం– మనుష్యుడే నా సంగీతం’ అని పలికిన ఆధునిక కవి?
1) దాశరథి 2) సినారె
3) శ్రీశ్రీ 4) ఆరుద్ర

34. శ్రీశ్రీ ‘చైతన్య స్రవంతి పద్ధతి’ని ఏ రచనలో ప్రవేశపెట్టాడు?
1) రేడియో నాటికలు
2) కార్టూన్ కవితలు 3) సిప్రాలి
4) చరమరాత్రి కథలు

35. ‘గులాబీ అత్తరు’ కథానిక రచయిత ఎవరు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి
2) వేలూరి శివరామశాస్త్రి
3) మాడపాటి హనుమంతరావు
4) మునిమాణిక్యం నరసింహారావు

36. ‘ప్రకృతి ఒడిలో’ పాఠ్యభాగ రచయిత?
1) ఎ.బి.కె. ప్రసాద్
2) నార్ల వెంకటేశ్వరరావు
3) కొడవటిగంటి కుటుంబరావు
4) నండూరి రామ్మోహనరావు

37. ‘సందేశం’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) దాశరథి 2) బోయి భీమన్న
3) జాషువా 4) ఎస్.టి. జ్ఞానానంద కవి

38. ‘కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు’ అనే స్వీయ చరిత్ర ఎవరిది?
1) బోయి భీమన్న
2) తుమ్మల సీతారామమూర్తి
3) ఎస్.టి. జ్ఞానానంద కవి
4) జాషువా

39. కింది వాటిలో జ్ఞానానంద కవి రచన కానిది?
1) దీనబంధు శతకం 2) ఆమ్రపాలి
3) పాంచజన్యం 4) క్రీస్తు చరిత్ర

40. ‘ఎందుకు పారేస్తా నాన్నా!’ పాఠ్యభాగ రచయిత ఎవరు?
1) కాశీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) మునిమాణిక్యం నరసింహారావు

41. చాగంటి సోమయాజులు కథల్లో సామాజిక చిత్రీకరణ ఉన్న కథ ఏది?
1) కుంకుడాకు 2) ఎంపు
3) భల్లూక స్వప్నం 4) పైవన్నీ

42. ‘కళింగ కథానికలు’ సంపాదకులు ఎవరు?
1) కాళీపట్నం రామారావు
2) చాగంటి సోమయాజులు
3) అట్టాడ అప్పలనాయుడు
4) గెంటాడ గౌరినాయుడు

43. ‘ప్రకటన’ పాఠ్యభాగాన్ని తిలక్ రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) గోరువంకలు 2) తిలక్ కథలు
3) అమృతం కురిసిన రాత్రి
4) తిలక్ నాటికలు

44. తిలక్ రచనలు ‘అమృతం కురిసిన రాత్రి’ ‘సుశీల పెళ్లి’ వరుసగా ఏ ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, కథానిక
2) వచన కవిత్వం, నాటిక
3) గేయకావ్యం, కథానిక
4) ఖండకావ్యం, నాటకం

45. తిలక్ ‘అమృతం కురిసిన రాత్రి’ కవితా సంపుటికి లభించిన సాహితీ పురస్కారం?
1) మూర్తిదేవీ పురస్కారం
2) కబీర్ సమ్మాన్ పురస్కారం
3) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం
4) జ్ఞానపీఠ్ పురస్కారం

46. ‘ఆలోచనం’ పాఠ్యభాగం దాశరథి రచించిన ఏ గ్రంథం లోనిది?
1) ఆలోచనాలోచనం 2) అగ్నిధార
3) మహాంధ్రోదయం 4) రుద్రవీణ

47. దాశరథి రచించిన ఏ గ్రంథానికి ‘కేంద్ర సాహిత్య అకాడమీ’ పురస్కారం లభించింది?
1) కవితా పుష్పకం 2) రుద్రవీణ
3) తిమిరంతో సమరం 4) పునర్నవం

48. ఆంధ్రప్రదేశ్ చివరి ఆస్థాన కవి ఎవరు?
1) విశ్వనాథ సత్యనారాయణ
2) చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి
3) శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
4) దాశరథి

49. ‘కరపత్రం’ పాఠ్యభాగ మూల రచయిత?
1) ఆచార్య జి. నాగయ్య
2) ఆచార్య గల్లా చలపతి
3) ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి
4) ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి

50. తిక్కన ‘నిర్వచనోత్తర రామాయణం’ ఏ కోవకు చెందిన కావ్యం?
1) చంపూ కావ్యం 2) గద్య కావ్యం
3) ద్విపద కావ్యం 4) పద్య కావ్యం

51. సర్వేశ్వర శతకకర్త ఎవరు?
1) పాల్కురికి సోమనాథుడు
2) యథావాక్కుల అన్నమయ్య
3) కరుణశ్రీ 4) మారద వెంకయ్య

52. ‘రంగదరాతిభంగ, ఖగరాజతురంగ విపత్పరంగ పరోత్తుంగ’ అనే పద్య పాదం ఏ శతకం లోనిది?
1) భాస్కర శతకం 2) శ్రీభర్గ శతకం
3) దాశరథి శతకం 4) రాజశేఖర శతకం

53. ‘రామదాసు’గా పేరొందిన శతకకర్త?
1) మారద వెంకయ్య
2) యథావాక్కుల అన్నమయ్య
3) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
4) కంచర్ల గోపన్న

54. రాజశేఖర శతకకర్త ఎవరు?
1) బమ్మెర పోతన 2) ధూర్జటి
3) సత్యవోలు సుందర కవి
4) అయ్యలరాజు రామభద్రుడు

55. శ్రీభర్గ శతకకర్త ఎవరు?
1) కూచిమంచి తిమ్మకవి
2) పోతన 3) పాల్కురికి సోమన
4) ధూర్జటి

56. ‘గాజుం బూస యనర్ఘ రత్నముగునా? కాకంబు రాయంచ యౌనా?’ అనే పద్యపాదం ఏ శతకం లోనిది?
1) సుమతి శతకం 2) రాజశేఖర శతకం
3) శ్రీభర్గ శతకం 4) సర్వేశ్వర శతకం

57. ‘ఆడిన మాట’ పాఠ్యభాగం ఏ గ్రంథం లోనిది?
1) హరిశ్చంద్రోపాఖ్యానం
2) భోజరాజీయం 3) శివతాండవం
4) ఆంధ్రావళి

58. అనంతామాత్యుడు రచించిన ‘భోజరాజీయం’ ‘రసాభరణం’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందిన గ్రంథాలు?
1) కథాకావ్యం, ఛందోగ్రంథం
2) నీతిశాస్త్ర గ్రంథం, అలంకార శాస్త్ర గ్రంథం
3) కథాకావ్యం, అలంకార శాస్త్ర గ్రంథం
4) గేయకావ్యం, ఛందోగ్రంథం

59. ‘స్వభాష’ పాఠ్యభాగాన్ని పానుగంటి రచించిన ఏ గ్రంథం నుంచి గ్రహించారు?
1) సాక్షి వ్యాసాలు – రెండో సంపుటి
2) సాక్షి వ్యాసాలు – మూడో సంపుటి
3) సాక్షి వ్యాసాలు – మొదటి సంపుటి
4) సాక్షి వ్యాసాలు – నాలుగో సంపుటి

60. పానుగంటి రచించిన ‘సారంగ ధర’, ‘సాక్షి’ వరుసగా ఏయే ప్రక్రియలకు చెందినవి?
1) పద్యకావ్యం, వ్యాస సంపుటి
2) చారిత్రక నాటకం, అధిక్షేప వ్యాస సంపుటి
3) పౌరాణిక నాటకం, గేయ కావ్యం
4) సాంఘిక నాటకం, విమర్శ వ్యాస సంపుటి

సమాధానాలు

1) 2	2) 4	3) 2	4) 3	5) 2
6) 4	7) 2	8) 3	9) 4	10) 3
11) 2	12) 3	13) 2	14) 4	15) 1
16) 4	17) 2	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 4	30) 2
31) 3	32) 2	33) 3	34) 4	35) 1
36) 3	37) 4	38) 3	39) 4	40) 2
41) 4	42) 2	43) 3	44) 2	45) 3
46) 2	47) 3	48) 4	49) 2	50) 4
51) 2	52) 3	53) 4	54) 3	55) 1
56) 3	57) 2	58) 3	59) 2	60) 2

ప్రవేశాలు

కామన్ లా అడ్మిషన్ టెస్ట్ - 2018

దేశంలోని ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు నిర్వహించే ‘క్లాట్ – 2018’ (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)కు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.


వివరాలు..

- **అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఇంటర్ లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఐదేళ్లు.
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు**
  అర్హత: ఎల్.ఎల్.బి. లేదా తత్సమానం ఉత్తీర్ణత.
  కోర్సు వ్యవధి: ఏడాది
- **ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది:** మార్చి 31.
- **పరీక్ష తేది:** మే 13.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడొచ్చు.
వెబ్‌సైట్: www.clat.ac.in

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.


కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!


అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించ గలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.

అంకెలు కలపండి రంగులు వేయండి






ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!



రెక్కల కష్టం..



కడపలోని జెడ్పీ కార్యాలయం సమీపంలో సోమవారం వీపుపై భారాన్ని మోస్తున్న ఓ అవ్వ

వయసు మీద పడింది..
ఒంట్లో సత్తువ తగ్గింది..
అయినా.. రెక్కల కష్టాన్నే నమ్ముకుంది..
వీధులన్నీ తిరుగుతుంది..
పాత వస్తువులు సేకరిస్తుంది..
ప్లాస్టిక్ బాటిళ్లు ఏరుకుంటుంది..
భారమైనా వీపుపై మోసుకెళ్తుంది..
వాటిని అమ్మి బతుకుబండి లాగిస్తుంది..

న్యూ ఇయర్ వేళ.. చాలా మంది విందులు.. వినోదాల కోసం ఎంతో ఖర్చు చేశారు.. కాస్త ఆలోచించి ఇలాంటి వారికి చేయూతనిస్తే ఎంతో మంచిది.

ఫొటో: మహమ్మద్ రఫీ, ఫొటోగ్రాఫర్, సాక్షి, కడప

కేజీబీవీల్లో ఇంటర్ విద్య

- జిల్లాలో రెండు కేజీబీవీలకు ప్రభుత్వం అనుమతి
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్య అమలు
- పేద విద్యార్థులకు ఉన్నత చదువుకు అవకాశం

కడపఎడ్యుకేషన్/మైదుకూరు టౌన్/ పెద్దముడియం :

ఆర్థిక పరిస్థితులు అనుకూలించక మధ్యలోనే బడిమానేసిన బడి ఈడు బాలికలకు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు వరంగా మారాయి. ఉచిత విద్యతోపాటు వసతి కల్పించి బాలికల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తున్నాయి. ఈ విద్యాలయాల్లో ప్రస్తుతం ఆరు నుంచి పదో తరగతి వరకు బోధన ఉంది. ఆ తర్వాత చదువుకొనే స్థోమత లేక కొంత మంది కళాశాలకు వెళ్లలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో పది తరువాత కూడా అలాంటి పేద బాలికలకు చదువును అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం కేజీబీవీల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యను సైతం అమలు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంతో అనేక మంది నిరుపేద బాలికల జీవితాల్లో వెలుగులు నింపే అవకాశముందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

☞ జిల్లాలో 29 కేజీబీవీలు ఉన్నాయి. వీటి కోసం ప్రత్యేకంగా భవనాలు నిర్మించి ప్రత్యేక అధికారులతో పాటు సీఆర్‌టీలను నియమించి పిల్లలకు 6 నుంచి 10 వరకూ బోధన అందించడం తోపాటు అక్కడే వసతి కల్పిస్తూ వారి ఉన్నతికి తోడ్పడుతున్నాయి.

రెండు కేజీబీవీల్లో ఇంటర్ విద్య..

ప్రభుత్వం ప్రయోగాత్మకంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి జిల్లాలోని వీరబల్లి, పెద్దపసుపుల కేజీబీవీల్లో ఇంటర్ విద్యను అమలు చేసేందుకు అనుమతులను ఇచ్చింది. ఈమేరకు ప్రభుత్వం నుంచి సర్వశిక్ష అభియాన్‌కు ఉత్తర్వులు కూడా అందాయి. ఫలితంగా దాదాపు 400 మంది బాలికలకు ఇంటర్ విద్య అందనుంది. దీంతో విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా పిల్లలకు కావాల్సిన వసతుల ఏర్పాటు కోసం సర్వశిక్ష అభియాన్ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి.. నివేదికలను పంపాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు నివేదికలను ప్రభుత్వానికి పంపనున్నట్లు ఎస్ఎస్ఏ ఈఈ కాంతారావు తెలిపారు.



ఇంజనీర్లు వచ్చి వెళ్లారు..

పెద్దపసుపుల కేజీబీవీలో ఇంటర్ విద్యను ప్రారంభించడానికి కావాల్సిన వసతుల కోసం సైట్ ఇంజనీర్లు వచ్చి పరిశీలించి వెళ్లారు. తాత్కాళికంగా పాఠశాల ఆవరణంలోనే ఉన్న బీసీ హాస్టల్ గదులను పరిశీలించారు. పెద్దపసుపుల కేజీబీవీకి ఇంటర్ విద్య రావడం ఆనందంగా ఉంది. గత మూడు సంవత్సరాలుగా ఇందులో 10 వ తరగతిలో 100 శాతం ఫలితాలు సాధిస్తున్నాం. గత రెండు సంవత్సరాల్లో ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు.

– హరిణి, స్పెషల్ ఆఫీసర్, పెద్దపసుపుల కేజీబీవీ

ఉత్తమ జీవితాన్ని గడపాలి

బిషప్ గల్లెల ప్రసాద్



దైవ సందేశం అందజేస్తున్న బిషప్ గల్లెల ప్రసాద్



ప్రార్థనల్లో పాల్గొన్న విశ్వాసులు

కడప కల్చరల్ : మానవులు నూతన సంవత్సరం సందర్భంగా పరిశుద్ధమైన ఆత్మను కలిగి ఉత్తమమైన నూతన జీవితాన్ని గడిపేందుకు నిర్ణయించుకోవాలని కడప కథోలిక మేత్రాసన బిషప్ రెవరెండ్ గల్లెల ప్రసాద్ అన్నారు. సోమవారం రైల్వే స్టేషన్ సమీపంలోగల ఆరోగ్యమాత చర్చిలో ఆ మాత దివ్య మాతృత్వ పండుగ, నూతన సంవత్సర శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, దివ్యబలిపూజ, వాక్యోపదేశం చేశారు. క్రీస్తు జననం తర్వాత ఎనిమిదవ రోజున శిశువుకు ఏసు అని పేరు పెట్టారని, అందుకే ఈరోజు క్రీస్తు నామకరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆ ప్రభువు చూపిన మార్గంలో నడవకుండా జీవితాలను పాడు చేసుకున్న వారు ఇకనైనా మంచి మార్గంలో నడుస్తామన్న నిర్ణయానికి రావాలని, కొత్త సంవత్సరంలో మంచిదైన కొత్త జీవితాన్ని గడపాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం డైరెక్టర్ కన్నా జయన్న, సహాయ గురువులు ఫాదర్ రాజన్న, ఫాదర్ అరుళ్, కథోలిక డయాసిస్ ఎంపీ ఎస్ఎస్ఎస్ ఫాదర్ ఎల్.ఆరోగ్యరాజ్, బిషప్ వ్యక్తిగత కార్యదర్శి వరప్రసాద్, సిస్టర్ మంజుల, ఉపదేశులు, విశ్వాసులు పాల్గొన్నారు.



ఆహా .. ఎంతందంగా ఉన్నా...

అద్దం కనిపిస్తే చాలు.. ఎవరైనా కాసేపు ఆగిపోతారు.. తమ డ్రస్ ఎలా ఉంది.. ఈ రోజు అందంగా తయారయ్యామా.. అని చూసుకుంటారు.. కుర్రకారు అయితే జుట్టు సవరించుకుంటారు. నేనేమీ తక్కువ కాదంటూ ఓ కోడిపుంజు బైకుమీదకు ఎక్కి అద్దంలో తన అందాన్ని చూసుకుని మురిసిపోతున్నట్టు ఉన్న ఈ దృశ్యం సోమవారం నందలూరు రైల్వేక్వార్టర్స్‌లో కనిపించింది.

– రాజంపేట



ప్రజా సంకల్ప యాత్ర

కడదాకా నీవెంటే..



ఎవరో తెలియదు.. ఎందుకో తెలియదు.. వైఎస్ రాజశేఖరరెడ్డిపై ప్రేమాభిమానాలు పెంచుకున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉండాలని నిశ్చయించుకున్నారు. వందల కిలోమీటర్ల దూరం నడుస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు.. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన వైఎస్.ప్రశాంత్, గుంటూరు జిల్లా మల్లయపాళెంకు చెందిన లంకపోటు సుబ్బారెడ్డి. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఓదార్పు యాత్ర.. వైఎస్ షర్మిల చేపట్టిన పాదయాత్రల్లో తుదివరకు నడిచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పుడు ప్రజాసంకల్పయాత్రలో ఇడుపులపాయ నుంచి నడుస్తూ వస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

–చిత్తూరు అర్బన్

మూగ వేదన!



తంబళ్లపల్లెలోని సిద్ధారెడ్డి కాలనీకి చెందిన డి రాజేశ్వరికి మాటలు రావు. పుట్టుకతోనే మూగ. వికలాంగ పింఛన్ మంజూరు కోసం ముప్పుతిప్పలు పడాల్సి వస్తోంది. మాటలు రావని చెప్పడానికి సాక్ష్యం కావాలని అధికారులు చెప్పడంతో వైద్యుల వద్దకు వెళ్లింది. వారిచ్చిన ధ్రువీకరణ పత్రంలో 42 శాతం మాత్రమే వైకల్యం ఉండడంతో రాజేశ్వరి పింఛన్‌పై ఆశలు వదులుకుంది. పర్సెంటేజీతో పనిలేకుండా వైకల్యం ఉన్నవారందరికీ పింఛన్ ఇవ్వాలని రాజేశ్వరి తన సహాయకురాలి ద్వారా జగన్ వద్ద మొరపెట్టుకున్నారు.

– చిత్తూరు అర్బన్

ఎన్నాళ్లీ నోటీసులు?



'ఎప్పుడో బ్యాంకులో బంగారు కుదువబెట్టి లోను తీసుకున్నానప్పా. దాన్ని కట్టేసి వస్తువులు (ఆభరణాలు) కూడా తెచ్చేసినా. కానీ ఇంకా నేను అప్పు కట్టాలని బ్యాంకు వాళ్లు నోటీసులు పంపుతానే ఉండారు. ఎవుర్నిపోయి అడిగేదప్పా..' అంటూ కురబలకోట మండలం గొర్లవారిపల్లెకు చెందిన ఆనందరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గం కడపక్రాస్ వద్ద వైఎస్ జగన్‌తో పాటు ప్రజాసంకల్ప యాత్రలో నడిచిన ఆనందరెడ్డి తన బాధల్ని చెప్పుకున్నారు. చిన్నతిప్ప సముద్రం ఇండియన్ బ్యాంకులో బంగారు ఆభరణాలపై రుణం తీసుకుని చెల్లించేసినప్పటికీ ఇంకా బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తూనే ఉన్నాయన్నారు.

కష్టాలు..కన్నీళ్లు



'అయ్యా.. ఓ ముఖ్యమంత్రి బిడ్డె ఉండి నువ్వీ ఎండలో తిరగతా ఉండావు. పగోడికీ వద్దయ్యా ఈ కట్టం. మాలాంటి కూలినాలీ సేసెటోల్ని ఈ గవర్నమెంటు రోజుకో మోసం సేస్తా ఉండాది. లోనంతా తోసేస్తామన్నారు. ఇళ్లు కట్టిస్తామన్నారు. ఎక్కడ కట్టించినారు..? అంతా మోసం. మీకండాగా మేముంటాం..' అంటూ చింపిరెడ్డిగారిపల్లెకు చెందిన రైతు చిన్నప్ప వైఎస్ జగన్ ఎదుట కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈయన్ను వైఎస్ జగన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంతో ఒక్కసారిగా ఉద్వేగానికిలోనై కన్నీళ్లు పెట్టుకున్నారు.

రూపాయి కూడా రాలేదు




'సామీ.. పొలంలో నీళ్లు లేవు. కూలీనాలీ చేసి బతకతా ఉండాం. పాడి కోసం బ్యాంకులో నగలు పెట్టి 2013లో డబ్బు తీసుకున్నా. ఎలక్షన్‌కు ముందు చంద్రబాబు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ మాకేమీ సేయకపోవడంతో డబ్బు కట్టేసి నగలు తెచ్చుకున్నా. మళ్లీ రూ.64 వేలు లోను తీసుకున్నా. అది కూడా కట్టేసినా. కానీ నా అప్పును కొట్టేస్తా ఉండామని రుణమాఫీ కాయితాన్నిచ్చారు. బ్యాంక్‌కు వెళితే రూపాయి కూడా రాలేదని సెబుతా ఉండారు' అంటూ గుర్రంకొండ మండలం మర్రిమేకలపల్లెకు చెందిన రైతు పోటగనం నాగిరెడ్డి వైఎస్ జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సీటీఎం వద్ద జననేతను కలిసి ప్రభుత్వం తనకు అందచేసిన రుణమాఫీ పత్రాన్ని చూపించారు.

జనహితుడు



మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్పసముద్రంలో సోమవారం ప్రజా సంకల్పయాత్రకు స్వాగతం పలుకుతున్న జనం



నాలుగేళ్ల టీడీపీ పాలన అంతా అస్తవ్యస్తం
రోజులు గడుస్తున్నా దరి చేరని సంక్షేమం
దోపిడీ రాజ్యంలో నలిగిపోతున్న జనం
అరాచక ప్రభుత్వం ఇంకెన్నాళ్లంటున్న ప్రజానీకం

నేనున్నానంటూ జననేత అడుగేసిన తరుణం
బడుగు బలహీన వర్గాల్లో గుండె నిండా ధైర్యం
నవరత్నాలతో వెల్లివిరిసిన ఆనందం
రాజన్న రాజ్యం మళ్లీ తెస్తారనే నమ్మకం

పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆశయం
రైతు కష్టానికి ప్రతిఫలం దక్కాలనే ధ్యేయం
ప్రతి ఇంటా ఆనంద కాంతులు నింపాలనే లక్ష్యం
ఇదే జనహితుడి సంకల్పం.



జగన్‌కు అభివాదం చేస్తున్న మట్టివారిపల్లె గ్రామస్తులు



ఆర్‌సి కురవపల్లెలో రైతు కష్టాన్ని ఆలకిస్తూ..

• మరువలేని అభిమానం



వైఎస్సార్, జగన్ చిత్రపటాన్ని అందజేస్తున్న అభిమానులు

• మీ వెంటే..



జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అక్కాచెల్లెమ్మలు

• సంకల్ప సారథులు



ముదివేడు వద్ద పాదయాత్రలో ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు నారాయణస్వామి, సునీల్‌కుమార్

మధుర జ్ఞాపకం



సిద్ధారెడ్డిగారిపల్లెలో వైఎస్ జగన్‌తో చెల్లెమ్మల సెల్ఫీ

అవ్వకు భరోసా



కడప క్రాస్ వద్ద అవ్వను పలకరిస్తున్న మనవడు

కష్టాలు వింటూ..




అవ్వ కష్టాలు తెలుసుకుంటున్న జననేత

ప్రగతి రథానికి బాసటగా



వైఎస్ జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ కరచాలనం



మిద్దెపై నుంచి జగన్‌కు అభివాదం చేస్తున్న అభిమానులు

Praja Sankalpa Yaatra



సంకల్పానికి బాసటగా



అడ్డగిడ్డవారిపల్లె వద్ద జగన్ రాక కోసం వేచి ఉన్న మహిళలు

• ఎదురుచూపు



మదనపల్లె : చిలకవారిపల్లెలో జననేతను చూసేందుకు..

• నవశకం



కాయలవారిపల్లెలో నవరత్నాలను వివరిస్తున్న జగన్

• ఆత్మీయ స్పర్శ



కడప క్రాస్ వద్ద ప్రయాణికులతో జగన్ కరచాలనం

• నేనున్నా..



అడ్డగిడ్డవారిపల్లె వద్ద అక్కాచెల్లెమ్మలతో మాటామంతి